నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

10.02.2026


## ప్రజలే నా బలం, వారి నమ్మకమే నా ప్రేరణ, ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే నా ధ్యేయం

- బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రజల సమస్యలే తన రాజకీయ దిశగా భావించే ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ పేటబషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ప్రతి అంశాన్ని ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను కూడా ప్రజల నుంచి స్వీకరించి, ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మరింత దగ్గరగా ఉండాలన్న తన సంకల్పాన్ని వెల్లడించారు. "ప్రజలే నా బలండ వారి నమ్మకమే నా ప్రేరణ" అని పేర్కొన్న ఎమ్మెల్యే గారు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, వివిధ కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు గాయాలపాలైన కార్యకర్తలను పరామర్శించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రచారం ముగించుకొని ఆఫీస్ బయట సేదతీరుతున్న కార్యకర్తలను అక్కడ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆఫీస్ కి వచ్చిన సదరు వ్యక్తి హ్యాండ్ బ్రేక్ వేయకుండా పార్కింగ్ చేసిన కారు కార్యకర్తలను ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురి మహిళా కార్యకర్తలకు గాయాలు అవ్వడంతో వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం జరిగింది. గాయాలైన మహిళా కార్యకర్తలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి గారితో కలిసి పరామర్శించిన లిమాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి .ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కాలే యాదయ్య గాయాలైన కార్యకర్తలకు భరోసానిచ్చి వారికి ఆర్థికంగా, వైద్య పరంగా ఆదుకుంటామని ఆసుపత్రి యాజమాన్యంతో కూడా మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.



## ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించిన హ్యాపీ క్లబ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (పిబ్రవరి9) ;**

శ్రీ చైతన్య ఆదిభట్ల పాఠశాలలో న్యూ ఇంప్రూవైజ్డ్ అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా పార్ట్ 3 షేరింగ్ అండ్ కేరింగ్ లో భాగంగా హ్యాపీ క్లబ్ ప్రోగ్రాం ని ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా దిల్సుక్నగర్ ఏజీఎం వెంకట్ రెడ్డి పాఠశాలలో ఆనందకరమైన వాతావరణాన్ని నెలకొల్పటం కోసం విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మధ్య భాగస్వామ్య కార్యక్రమాలు సామాజిక సంబంధాల ద్వారా సానుకూలత మరియు మానసిక ఆనందాన్ని పెంపొందించడం కోసం ఈ హ్యాపీ క్లబ్ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒత్తిడికి వ్యతిరేకంగా సంతృప్తికరమైన ఆనందకరమైన జీవితం ఎలా ఉండాలో తెలియజేయడం కోసం పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు మధ్య వివిధ రకాల ఆటలు మ్యూజికల్ చైర్స్ ,బాల్ బిన్, లెమన్ స్పూన్ వంటి మొదలగు ఆటలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు రవీందర్ రెడ్డి, రవి తేజ. కో ఆర్డినేటర్స్ పుల్లారావు, రవికుమార్. ప్రిన్సిపల్స్ సతీష్ ,హుస్సేన్. వైస్ ప్రిన్సిపల్ వాహిని, చంద్రశేఖర్. ఎ ఓ వెంకటేశం, ఇస్మాయిల్. డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయికుమార్. ఇన్చార్జులు ఉపాధ్యాయ బృందము తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

- చందాలు..
దందాలు చేస్తే..
ఖబర్దార్
- కారుకూతలు కూస్తే బొక్కలోకి
పంపడం ఖాయం
- ఎన్నికల ప్రచార ముగింపు
సభలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం (ఏదులాపురం), నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 9:**

"రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్ని కలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దం దాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**దందాలకు కాలం చెల్లింది**

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయ పడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబో తున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

**అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?**

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తా మంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం



వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

**ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు**

వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూ ముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కామారెడ్డి గడ్డపై షబ్బీర్ అలీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం

- విపక్షాలపై విమర్శల గర్జన గళం
- బిఆర్ఎస్ అవినీతి అడ్డా.. బిజెపి విభజన రాజకీయాల క్రీడ.
- 'చేయి' గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 09, 10, 11, 13, 32 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్దాల బిఆర్ఎస్. విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు. కాళేశ్వరం వారి ఏటీఎం.. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు. పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది," అని షబ్బీర్ అలీ విమర్శించారు. బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలుబిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ – గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు.



కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా. సోనియా గాంధీ గారు ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు.
మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి.
ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 24వ వార్డులో రాపెల్లి శ్రీధర్ గెలుపు కాయం చెన్నమనేనీ దీప

- నిజాయితీ కలిగిన వ్యక్తులను గెలిపించండి
- 26 మరియు 27 వార్డ్ లో బీజేపీ అభ్యర్థి లను గెలిపించండి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపల్లి శ్రీధర్ అనూహ్యంగా గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ దీప వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్ల స్పందన రాపెల్లి శ్రీధర్ గెలుపు పక్కగా కనిపిస్తుంది అన్నారు 26 27 వార్డ్ అభ్యర్థులు మామిడ్ల అనూష రేగుల రేణుక లను గెలిపించండి అని తెలిపారు ప్రచారంలో భాగంగా దీప మాట్లాడుతూ.. వేములవాడ అభివృద్ధికి బిజెపి కౌన్సిలర్లను గెలిపియాలని పిలుపునిచ్చారు అదే విధంగా 24వ వార్డు మహిళలందరూ శివ దీక్షలో ఉండి మీ దీవెనల కోసం మీ వార్డుకు వచ్చిన రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు శ్రీధర్‌కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అంది స్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు









ఉందని, గతంలో ఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 26 మరియు 27 వార్డ్ అభ్యర్థులు మామిడ్ల అనూష లక్ష్మి రాజం రేగుల రేణుక మరియు రేగుల శ్రీకాంత్ వార్డ్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సమ్మె వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.
- నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలి.
- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ చౌరస్తా గాంధీ విగ్రహం వద్ద సమ్మెకు సంబందించిన వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతు ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెను కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. నిత్యవసర ధరలు పెరుగుతున్న మున్సిపల్ కార్మికుల జీతాలు పెరగడం లేదు అని, మున్సిపల్ లో పని చేసే కార్మికులకు ఇరవై ఆరు వెయ్యిలు జీతం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక పోరాడి సాధించుకున్న ఇరువై తొమ్మిది కార్మిక చట్టాలకు బదులుగా నాలుగు లేబర్ కొడ్లు తెచ్చాడు అని అన్నారు. కనుక కార్మిక వెతిరేక నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల అమెరికతో వాణిజ్య ఒప్పందం కేవలం ఏక పక్షంగా ఉంది అని అన్నారు. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా పథకం పేరు మర్చి రామ్ జీ అని రాముని పేరు పెట్టి అందులోని అసలు విషయని తప్పు దారి పట్టిస్తున్నారు అని వారు గుర్తు చేశారు. ఈ పథకంలో పని దినాలను




వంద నుండి నూట ఇరవైకీ పెంచి రాష్ట్ర పై నలపై శాతం బారం వేశారు. దాని వల్ల రాష్ట్ర పై భారం పడుతుంది అని, కనుక పని దినాలు ఎన్ని పెంచి ఉపయోగం లేదు అని వారు అన్నారు. కనుక ఫిబ్రవరి 12వ తేదీన సబండవర్గలు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి,భాగ్యమ్మ, నర్సమ్మ, ముత్యలు, సైదమ్మ, కవిత,కృష్ణ, శేఖర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే కృష్ణారావు, అధికారులతో సమీక్షా సమావేశం

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో నీ పలు కాలనీల చెందిన అభివృద్ధి పనుల కోసం కార్పొరేటర్ శ్రీనివాస్ రావుసోమవారం రోజు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసిన కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని 7వ ఫేస్ దోబీ ఘాట్ ను పరిశీలించి ఫ్లోరింగ్, వాటర్ పైప్ లైన్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టాలని అలాగే మౌలిక సదుపాయాల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం భగత్ సింగ్ నగర్ ఫేస్ 1లోని రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే తొమ్మిదో ఫేస్ మహిళా మండలి భవనం మొదటి అంతస్తు నిర్మాణం కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు. ఏ ఈ రాజీవ్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, రాజేష్, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, ప్రతాప్, హరి బాబు, అల్లం వెంకటేశ్వర రావు, లత, రమాదేవి, లక్ష్మి, భగత్ సింగ్ నగర్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ రాజు, పి ఎస్ ఎన్ రాజు, తిరుమల శ్రీనివాస రావు, వాసు కుమార్, నరసింహ రావు , దోబీ ఘాట్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో తాండ్ర కుమార్ స్మారక క్రీడోత్సవాలు

**మియాపూర్ నీలగిరి వార్త**

శ్రీ చైతన్య క్రీడాల మైదానంలో ఫిబ్రవరి 6,7,8 -2026తేదీలలో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఎ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక క్రీడా ఉత్సవాల సందర్భంగా.. ఆటల పోటీలో ఆసక్తితో ఉత్సాహంతో కబడ్డీ 17, క్రికెట్ 17 జట్టులో పాల్గొని ఈ మూడు రోజులు ఉత్సాహంగా పాల్గొని ఆడి వారి వారి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి.క్రికెట్ లో 16 టీమ్స్ నీ జయించి కామ్రేడ్స్ ఎలెవన్ జట్టు మొదటి స్థానం లో నిలిచింది కబడ్డీలో 16 జట్టులను జయించి మియాపూర్ న్యూ కాలనీ విజేతలుగా నిలిచారు. విజేతలకు హైకోర్టు అడ్వకేట్ ఎ జి పి తాండ్ర రమేష్ , ఇస్లావత్ దశరథ్ నాయక్ యం సి పి.ఐ(యు) మియాపూర్ కార్యదర్శి ట్రోఫీలు, నగదు బహుమతి అందచేశారు ఈ కార్యక్రమానికి హాజరైన అతిథుల కనకమామిడి డి సురేందర్ గౌడ్, టీ పీ సి సి లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాదులు శివకృష్ణ,తాండ్ర వేణు, రాజశేఖర్, సి పి ఎం నాయకులు కృష్ణ లు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఇతర బహుమతులు అందచేశారు.నిర్వాహకులు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ కన్వీనర్ ఎం. శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక క్రీడా ఉత్సవాలకు ముగింపు కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ.. క్రీడల వల్ల కొత్త వ్యక్తులను కలిసి స్నేహ బంధాన్ని బలోపేతానికి, సామాజిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి అలాగే క్రీడల వల్ల మానసిక ఒత్తడికి తగ్గించి, ఆందోళన నుండి ఆత్మవిశ్వాసాన్ని రూపొందించ



బడుతుంది, క్రీడల వలన చదువుపైన ఏకాగ్రత పెరుగుతుంది, నాయకత్వ లక్షణాలు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది, అలాగే క్రీడల వల్ల, మానసికంగా ఉల్లాసం,శరీర ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, స్నేహబంధం, సామాజిక మాధ్యమాలకు ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండడం విద్య ప్రయోజనాలు, అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడాల ద్వారా భవిష్యత్ మంచి ఉంటుందని , మియాపూర్ డివిజన్ లో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ (యు )గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు యార్లగడ్డ రాంబాబు, మహిళా సంఘ నాయకులు జి శివాని, ఎండీ సుల్తానా బేగం, రజియా బేగం, శ్రీలత, పార్టీ సభ్యులు ఎం రాములు, విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, రాజు, రాంబాబు, సురేష్, నవీన్ , క్రీడాకారులు యువకులు స్థానిక ప్రజలు బారి ఎత్తున్న హాజరై వీక్షించారు.

# మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సహకారం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఆస్ట్రేలియాలోని ఆర్ ఎం ఐ టి యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం లభించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడడంతో స్థానిక శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్ శ్రీ కె.పి. వివేకానంద ని ఆర్థిక సహాయం కోసం ఆశ్రయించారు.విద్యార్థి అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులకు విషయం తెలియజేశారు. ఎమ్మెల్యే గారి సిఫారసు కి స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సిఫారసు చేసిన మూడు రోజులలోనే విద్యార్థికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని, అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాగే పేద విద్యార్థులకు సహకారం అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసుకునేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆహారం ఆకలిని మాత్రమే తీరుస్తుంది విద్య జీవితాన్ని మార్చుతుంది

- యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సేవ సంస్థ వ్యవస్థాపకుడు ఎస్ ఎల్ రాజేష్
- ఘనంగా యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 17వ వార్షికోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సమాజంలో పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సేవా సంస్థ 17వ వార్షికోత్సవ వేడుకలను హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో ఆదివారం ఘనంగా నిర్వహించింది. ఈ సేవా సంస్థను ఎస్ ఎల్ రాజేష్ 2009 జూన్ 3న విశాఖపట్నంలో ఒక్కరి సేవా సంకల్పంతో స్థాపించారు. ప్రారంభ దశలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఆహార దానం చేయడం ద్వారా సేవలను ప్రారంభించిన ఈ సంస్థ,"ఆహారం ఆకలిని మాత్రమే తీరుస్తుందిడ విద్య జీవితాన్ని మార్చుతుంది"అనే భావనతో పేదరికం కారణంగా విద్య మధ్యలో ఆగిపోకుండా ఉండేలా విద్యా సహాయ కార్యక్రమాల వైపు తన సేవా ప్రయాణాన్ని విస్తరించింది. ఒక్కరి సంకల్పం నుంచి 40 మంది దాతల సేవా బలగంగాఒక్కరి ఆలోచనతో ప్రారంభమైన యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ నేడు 40 మంది దాతల సహకారంతో వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలిచిందని సంస్థ వ్యవస్థాపకులు ఎస్ ఎల్ రాజేష్ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నంలో 51 మంది విద్యార్థులకు, హైదరాబాద్‌లో 36 మంది విద్యార్థులకు నిరంతరంగా విద్యా సహాయం అందిస్తూ వారి చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.పారదర్శకతే సంస్థ ప్రధాన బలం సంస్థ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత పాటించడమే తమ ప్రధాన బలమని రాజేష్ వివరించారు. దాతల ఒదరితో కలిసి ప్రత్యేక సందేశ సమూహాన్ని ఏర్పాటు చేసి, విరాళాల రూపంలో వచ్చిన ప్రతి రూపాయి వివరాలను లెక్కలతో సహా ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. అలాగే సంస్థ పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహిస్తూ, అందులోకి వచ్చిన నిధులన్నింటినీ అదే ఖాతా ద్వారా ఖర్చు చేసి, ఖర్చుల వివరాలను దాతలకు నిరంతరం తెలియజేస్తూ నమ్మకంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.తెలంగాణలో తొలిసారి వార్షికోత్సవ వేడుకలుగత 16 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్షికోత్సవాలను జరుపుకున్న ఈ సంస్థ, 17వ వార్షికోత్సవాన్ని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో నిర్వహించడం విశేషమని నిర్వాహకులు పేర్కొన్నారు.



**ముఖ్య అతిథుల సమక్షంలో వేడుకలు**

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ పి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులు సానా నారాయణ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా సినీ రంగానికి చెందిన వస్త్ర రూపకర్త నిహారికా రెడ్డి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా నంబర్ మాల్, వాయుం ఎనర్జీస్ సంస్థ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్, నిర్మల జ్యోతి, అలాగే ఎన్ ఎస్ పి సంస్థ సీనియర్ డైరెక్టర్ ముస్కు లింగ రెడ్డి హాజరై కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

**విద్యార్థులకు ప్రశంసాపత్రాలు దాతలకు ఘన సత్కారం**

ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి వారి ప్రతిభను ప్రోత్సహించారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన దాతలు, స్వచ్ఛంద సేవకులు, వాలంటీర్లకు నిర్వాహకులు ఘనంగా సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దాతలతో ప్రత్యక్ష భేటీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ**

వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే విద్య యొక్క ప్రాముఖ్యతను, తమ జీవితాల్లో విద్య తీసుకొచ్చిన మార్పును విద్యార్థులు ఉపన్యాసాల రూపంలో వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యే సమాజ మార్పుకు పునాదిమొత్తంగా ఈ 17వ వార్షికోత్సవ వేడుకలు, విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందనే సందేశాన్ని బలంగా చాటుతూ, యునైటెడ్ హెల్పింగ్ హాండ్స్ 369 సంస్థ సేవా ప్రయాణానికి మరో కీలక మైలురాయిగా నిలిచాయి

# గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల చివరి రోజు సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 4వ,5వ,13వ, 15వ మరియు 16వ,18వ,19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ళి మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష సత్తయ్య, నక్క సంతోష రాములు, సత్య లక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ ఆలీ రి గారి తరుపున జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి గారితో కలిసి పై వార్డులలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించి పలు వార్డులలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని మౌలిక వసతులు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు క్రింది స్థాయికి అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు.కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బూస్టర్ ఏర్పాటు త్రాగు నీటి ప్రెషర్ సమస్యకి శాశ్వతంగా పరిష్కారం

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా హై ప్రెజర్ బూస్టర్ ను నల్లగండ్ల ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపి నగర్, నెహ్రూనగర్, బాపునగర్ , పలు బస్తిలలో గత కొంత కాలంగా లోప్రెషర్ త్రాగు నీరు వస్తున్నాయని తమకు హై ప్రెషర్ త్రాగునీటి సదుపాయం కల్పించాలని బస్తీ వాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ను కోరారు. అందుకు కార్పొరేటర్ స్పందిస్తూ.. తక్షణ చర్యలు చేపట్టి బస్తివాసులకు మెరుగైన త్రాగునీటి సదుపాయం కల్పించాలనే సంకల్పంతో.. ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో చర్చించి ముఖ్యంగా గోపి నగర్ గుట్ట ప్రాంతంలో, నెహ్రూ నగర్ పరిసర బస్తీ వాసులకు హై ప్రెషర్ త్రాగునీటి సదుపాయం కొరకు 'బూస్టర్' ను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందులో భాగంగా ప్రధానంగా లోప్రెషర్ త్రాగు నీటి సమస్యను ఆదిగమించమని పేర్కొన్నారు. డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దామని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



గోపినగర్, నెహ్రూనగర్ తదితర బస్తీ వాసులు కార్పొరేటర్ హై ప్రెషర్ త్రాగునీటి కోసం ఎంతగానో కృషి చేశారని వారికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స డిజిఎం నరేందర్, వాటర్ వర్క్స మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, వార్డు మెంబర్ పర్వీన్ బేగం, గఫుర్, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యడ లక్ష్మణ్, యాదవ్, రవి యాదవ్, రాజ్ కుమార్, నరసింహ రెడ్డి, శ్రీకాంత్, నరసింహ, మహేందర్ సింగ్, దస్తగిర్, షకీల్, సాయన్న, సత్య నారాయణ, రవి, ముంతాజ్ బేగం, రేణు, మహేష్ చారీ, సలీం, సాయి, మహేష్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### - ఎస్సీ ఎస్టి కమిషన్, మానవ హక్కుల కమిషన్ లను ఆశ్రయించిన బాధితులు

**తాండూరు,పిబ్రవరి 9నీలగిరి వార్త :**

తమ కూతురు మరణానికి కారణం అయినా బిఆర్ఎస్ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అనూష తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు సోమవారం అంబేద్కర్ ప్రజా సంఘం అండతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ లలో వారు దయాకర్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం పెద్దెముల్ మండలం, చైతన్య నగర్ కు చెందిన మాదాసు లక్ష్మి కిష్టయ్య దంపతులు వారి కుమార్తె అనూష (14) తో కలిసి గత కొంతకాలంగా నవాబ్ పేట్ మండలం ముబారక్ పూర్ గ్రామంలో దయాకర్ రెడ్డి వద్ద పొలం పనులు చేస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో గత జనవరి 28వ తేదీ పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ పై వెళుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ప్రమాదంలో అనూష అక్కడికక్కడే మరణించింది. 14 సంవత్సరాలు నిండని అనూషను బలవంతంగా దయాకర్ రెడ్డి పని చేయించుకోవడం వల్లనే ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మమత అనే మరో మహిళ కాలు విరిగింది. ప్రమాదం జరిగిన నాటి నుండి మమత తో పాటు మరో ముగ్గురిని దయాకర్ రెడ్డి రహస్య ప్రదేశంలో బంధించి వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ సంఘటనలో తనకు అనుకూలంగా చెప్పాలని వేధిస్తుంటే అతని నిర్బంధంలో ఉన్న గంగమ్మ అనే మహిళ తప్పించుకుని గ్రామానికి చేరుకుంది. తమకు అతను ఇచ్చే కూలీ డబ్బులు సరిపోవని వాటిని పెంచాలని, లేకుంటే వారి గ్రామానికి వెళతామని చెప్పిన వారి కులాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకొని బెదిరించి పనులు చేయించుకునేవాడు. ఈ విషయంలో పోలీసులు ప్రమాదంగా మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఒక ఎస్టీ బాలిక బాల కార్మికురాలితో పని చేయించుకోవడం నేరమనే విషయాన్ని వారు పరిగణలోకి తీసుకోలేదు. పైగా ట్రాక్టర్ డ్రైవర్ వెంకట్ రెడ్డి పై మాత్రమే కేసు నమోదు చేశారు. కానీ ఈ ఘటనకు పూర్తి బాధ్యుడు దయాకర్ రెడ్డి. అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, బాల కార్మికురాలితో పని చేయుచున్నందుకు కేసు నమోదు చేయాలని, అతని నిర్బంధంలో ఉన్న మరో ముగ్గురిని విడిపించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ చట్టాలను ఉల్లంఘించి బాల కార్మికులతో పని చేయించుకుని, ఆమె మరణానికి కారణం అయినా దయాకర్ రెడ్డి పై ఖచ్చితంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు పేదవారి సంక్షేమం కోసం పనిచేయాలని, సంపన్నులకు అండగా నిలుస్తూ పేదలకు అన్యాయం చేయకూడదని అన్నారు. దయాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసే వరకు న్యాయబద్ధమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్, చైతన్య నగర్ గ్రామస్తులు బుచ్చయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



మానవ హక్కుల సంఘానికి పిర్యాదు చేసిన బాధితులు

# కాంగ్రెస్ పార్టీ చేతిలో మరోసారి మోసపోవద్దు

### - మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 9 నీలగిరి వార్త :**

కాంగ్రెస్ పార్టీ చేతిలో మరోసారి మోసపోవద్దని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ 25,32,34,36, పైలెట్ రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మరోసారి మోసపోకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తాండూరు మునిసిపాలిటీపై బిఆర్ఎస్ జెండాఎగరబోతోందన్నారు. వార్డు నెంబర్ 25లో నషీరా భాను, 32 వార్డులో మహేశ్వరి, 34, సుప్రీతా కరుణాకర్, 36 వ వార్డులో రూపా రుద్రు పాటిల్ ను గెలిపించండని కోరారు. గతంలో నేను మంజూరు చేసిన వార్డుకు కోటి రూపాయల నిధులతో ఆయా వార్డుల్లో ప్రజల సమస్యలు తీర్చామన్నారు. కనీస మౌళిక సదుపాలకు ప్రాధాన్యతను ఇచ్చి సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లో లాంటివి తన హయాంలో నిర్మించామన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో అసెంబ్లీ ఎన్నికలో ఓట్లు దండుకొని పారిపోయారని విమర్శించారు. నేను అడుగుతున్నాను..మీ పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు చేస్తామన్నారు..చేశారా మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు.. ఇచ్చారామహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు..మీలో ఎవరైనా కోటీశ్వరులు అయ్యారా..కల్యాణలక్ష్మీ కింద మనం రూ.లక్ష ఇస్తే వారు తులం బంగారం ఇస్తామన్నారు..ఎవరికైనా తులం బంగారం ఇచ్చారా..కాంగ్రెస్ ను మరోసారి నమ్మి మోసపోరాదని అన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలుపుంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలుపించండి

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,పిబ్రవరి 9 నీలగిరి వార్త :**

అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలుపించండని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13,14,18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జాదవ్ రాములు, మహియా అంజుం షఫీ, గౌరీ రాములు కి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు.



# జెఎసి అత్యవసర సమావేశం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్"

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందిలి ఈ సమావేశానికి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఎసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారులిఆర్టీసి కార్మి కులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులుఅనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా ఈరోజు జెఎసి నాయకత్వం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారులికావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సి.ఎన్.కృష్ణ-ఎన్.ఎం.యు, జె.రాఘువులు-ఈయు, ఎన్.బాల్ రెడ్డి-ఈయు, ఎన్.బుద్ధ విశాల్- బికెయు, ఎం.ఎ.మజీద్‌ఈయు, డి.రాంచందర్-బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో పట్లోళ్ల నర్సిములు

**తాండూరు, పిబ్రవరి 9 నీలగిరి వార్త :**

తాండూరు పట్టణంలోని 9వ వార్డు సాయిపూర్ లో పట్లోళ్ల నర్సింహులు ఇంటింటి ప్రచారం చేశారు. సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఅరెస్ పార్ట్ కారు గుర్తుకు ఓటు గెలుపుంచాలని కోరారు.



# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణుల ముమ్మర ప్రచారం





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కోఆర్డినేటర్ ,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీం పట్నం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పబ్బే శ్రీనివాస్ తో కలిసి గడప గడపకు ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్ , వారి టీమ్ సభ్యులు చురుకుగా పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గత రెండు సంవత్సరాల అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనంలో పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు , శిశు సంక్షేమ శాఖల క్యాబినెట్ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళ బల పడితే కుటుంబం, కుటుంబం బలపడితే దేశం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళలు ముందుకు వస్తే సమాజం ముందుకు సాగుతుందని, మహిళల ఆశలు, అవసరాలు, హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధి అని, అదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్‌తో పాటు రాధాకృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, నాగ సాయి తదితరులు, అలాగే పలువురు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుద్యాల మండల్ ఎవశీ గా గందే శంకర్ నియామకం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**09/02/2026**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం (ఎంఈఓ) మండల విద్యాధికారి గా గందే శంకర్ నియమించడం మరియు టీచర్ స్థాయి నుంచి గెజిటెడ్ హెడ్మాస్టర్ నుంచి అతి తొందరలో ఎంఈఓ స్థాయి కి ఎదగడం ఎంతో సంతోషించే దగ్గర విషయమని పలువురు అభిప్రాయపడ్డారు మరియు ఇదే విధంగా ఉన్నత పదవులు ఇంకెన్నో రావాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ అభిప్రాయపడ్డారు అభినందించిన వారిలో ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్ సామాజిక కార్యకర్త నీల రవీందర్ జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్, మరియు వివిధ పాఠశాలలో కలిసి పని చేసిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మిత్ర బృందం అభినందనలు తెలియచేశారు.


Congratulations to Sri G. Shankar Sir, Gazetted Headmaster, ZPHS Hakeempet on takin... Read more

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని,4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను 6 సం"ల క్రితం (2019, 2020 సం" లలో తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడిన ఫలితంగా ఇంత కాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము, కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచింది. కార్పొరేట్ల ప్రయోజనాలు, వారి లాభాలు పెంచేందుకే 2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేసింది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జి-రామ్ జీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాల పై ఆర్థిక భారం మోపింది. విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను, బిల్లులను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను చావు దెబ్బ కొట్టింది.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల అమలుతో 40 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు చితికిపొయ్యేలా, కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోడానికి మార్గం సుగమం చేసింది అన్నారు..బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగభూషణ్, సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సభ్యులు ఎల్లమ్మ, నరసింహ, అంజి, పోచమ్మ, పెంటమ్మ, లక్ష్మి, నరసింహ, బిక్షపతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి

- 46 వ వార్డు కౌన్సిలర్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది ని గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాధిని 46 వార్డులో భారీ మెజారిటితో గెలిపించాలని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని 46 వ వార్డులో వారు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. వార్డు కౌన్సిలర్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ కాబట్టి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు ఎక్కువగా తెస్తామని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వారు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గా ఆర్యవైశ్యులకు అవకాశం ఇచ్చామని అన్నారు. 46 వార్డు ప్రజలు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మనందరం ఐకమత్యంగా అన్ని వార్డుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి పనిచేయాలని ఆమె అన్నారు. 46 వ వార్డు ను ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతామని అన్నారు. గతంలో మీలా సత్యనారాయణ రెండు సార్లు మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సార్లు పనిచేశారని, మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో పట్టణంలో మంచినీటి కొరత రాకుండా ఉండడం కోసం ఆ రోజున వాటర్ గ్రిడ్ ఏర్పాటు



చేయడం వలన ఈ రోజున నీటి సమస్య లేకుండా వున్నాము. ఆర్యవైశ్యులు అంటే ముందు చూపుతో సమాజం కోసం పనిచేసే నాయకులని అన్నారు. మొరిశెట్టి నివేదిత లక్షాది ని గెలిపిస్తే సూర్యాపేట మున్సిపాలిటీ లో పేదలకు న్యాయం జరుగుతుంది, వ్యాపారులకు, ఉద్యోగులకు మేలు జరుగుతుందని తెలిపారు. పట్టణాన్ని ఆధునిక వసతులతో మెరుగైన జీవన ప్రమాణాలతో, పచ్చదనం, పరిశుభ్రత కలిగిన సుందరమైన సూర్యాపేట గా మార్చుకోవడానికి అందరం కలిసి మొరిశెట్టి నివేదిత లక్షాది ని గెలిపిద్దామని పలువురు ప్రముఖులు తెలిపారు.. 46 వార్డులో మొరిశెట్టి నివేదిత లక్షాది ని భారీ మెజారిటీతో గెలిపిద్దాం అని ఆర్యవైశ్యులు విద్యానగర్ 46 వ వార్డు లో జరిగిన ర్యాలి లో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేష్ మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యగా భావిస్తున్నాం - బీఎస్పీ పార్టీరాష్ట్రఅధ్యక్షులు ఇబ్రహీం శేఖర్

- రాష్ట్రప్రభుత్వం నుండి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి
- కర్లరాజేష్ కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కును అందజేసిన బిఎస్పి రాష్ట్రఅధ్యక్షులు ఇబ్రహీం శేఖర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి09**

కోదాడ: దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఇది పోలీసుల అతి ప్రవర్తన వల్లే జరిగిందని, బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ , ధ్వజమెత్తారు. ఆదివారం కోదాడలో రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజేష్ను అక్రమంగా నిర్బంధించి, కోర్టులో హాజరుపరచకుండా నాలుగు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకునే ప్రభుత్వం, దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని హామీఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ఈఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం ఒక యువకుడి మృతి మాత్రమే కాదని, దళిత సమాజంపై జరుగుతున్న దాడిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం భారీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో బిఎస్పి రాష్ట్రప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, బహుజన విద్యార్థిసంఘం రాష్ట్రఅధ్యక్షులు, డాక్టర్ కత్తి వీరన్న, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, మాతంగి ఏసుబాబు, జోనల్ ఇంచార్జ్ దయాకర్ మోరియా, బిఎస్పి జిల్లాఅధ్యక్షులు ఎర్ర రాంబాబు, కోదాడ





బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు కాంపాటి వీరస్వామి,గోపాల్ స్వామి, బిఎస్పి జిల్లానాయకులు కత్తి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**చండూరు/ మర్రిగూడ/ నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 9:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బడుగు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన చండూరు, మర్రిగూడ మండలంలో పర్యటించారు. చండూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను తనిఖీ చేశారు.స్టాట్యుటరీ,నాన్ స్టాట్యుటరి మెటీరియల్ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు, చెక్లిస్ట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని, సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్ లో ఉన్న ఎన్నికల సామాగ్రి లో ప్రతి వస్తువును అందేలా చూడాలని అన్నారు.రిసెప్షన్ సెంటర్కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు, తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు.విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.భద్రతా పరంగా సెంటర్లో సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని,మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా




ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ తరువాత మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలుసంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు.పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని , వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చండూరులో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి, మర్రిగూడలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య , సిపిడిఓ సక్కుబాయి ,మునుగోడు సిడిపీవో కలెక్టర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ సిపిఐ మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 9:**

చండూరు పట్టణంలో ఉన్న సమస్యల గురించి నాకు తెలుసునని, పది వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ సిపిఐ అభ్యర్థులను గెలిపించండి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం చండూరు మున్సిపాలిటీలో చండూరు సమర భేరి మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సంధ్యారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇక్కడ ఓటు విలువ పెరిగింది.నా ఎమ్మెల్యే పదవి త్యాగం వల్ల నాకు అన్యాయం జరిగిన మునుగోడు ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గొంతు వినిపించే పరిస్థితి వస్తే నేను ముందుంటానని చెప్పారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు ఇచ్చాము సన్న బియ్యం ఇస్తున్నాం, మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా, తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ప్రజల కోసం కొట్లాడుతూనే ఉంటాడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు.చండూరులో ఇప్పటివరకు 10% అభివృద్ధి మాత్రమే జరిగింది ఇంకో 90% అభివృద్ధి చేసుకోవాలి. నా బలం బలగం మునుగోడు ప్రజలు మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తా కొట్లాడుతా కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధికి మీరు ఓటు వేసుకోవాలని కోరారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ బహిరంగ సభ చూసిన తర్వాత ప్రత్యర్థి వాళ్లకి ఓటు అడిగే



నైతిహక్కు కూడా ఉంటుందా..? రాష్ట్రంలో పెద్ద ప్రజాబలం కలిగిన నేత,ప్రజల కోసం తపన పడుతున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతవ్వాలి,మునుగోడు ఎమ్మెల్యే రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిగా అధి కారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మద్దతుతోనే నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సంధ్యారెడ్డి మాట్లాడుతూ..మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి బెల్ట్ షాపుల్ని రద్దు చేసిన ఘనత రాజన్నది,రాజగోపాల్ అన్న ప్రేమ మునుగోడు కు చాలా అవసరం ,వారి సేవలను తెలంగాణ సమాజం కోరుకుంటుందన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలో సిల్వర్ మెడల్ సాధించిన హర్ష రత్నాకర్

**హైదరాబాద్ నీలగిరి వార్త**




5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలలో ఇండియా తరపున పాల్గొన్న హైదరాబాద్ వాసి హర్ష రత్నాకర్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన 5వ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలలో సుమారు 1000 మంది అతిలెటిక్స్ క్రీడాకారులు, 20 గ్రేట్ బ్రిటన్ సింగపూర్ మలేషియా ఇరాన్ ఇరాక్ పాలస్తీనా కజకిస్తాన్ భుజకిస్తాన్ అల్జీరియా దేశాలు పాల్గొనగా భారత దేశం తరపున పాల్గొని 81 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ ఇరాక్ పై ఇండియా మెడల్ సాధించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పురోహిత బ్రహ్మ బిరుదు గ్రహీత కు సన్మానం

- పురోహిత బ్రహ్మ బిరుదు అందుకున్న బ్రహ్మశ్రీ కుర్మేటి బిక్షపతి శర్మ

**దేవరకొండ నీలగిరి వార్త**

పురోహిత బ్రహ్మ బిరుదు పొందిన కుర్మేటి బిక్షపతి శర్మను పలువురు శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పురోహిత బ్రహ్మ అనే బిరుదును బ్రహ్మశ్రీ కుర్మేటి బిక్షపతి శర్మ డాక్టర్ బ్రహ్మశ్రీ కృపా శ్రీనివాస శాస్త్రి చేతుల మీదుగా దేవరకొండ వాసవి కళ్యాణ మండపంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా సోమవారం కుర్మేటి బిక్షపతి శర్మను పలువురు ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పురోహిత బ్రహ్మ బిరుదు ఇవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మేటి రవి ప్రసాద్ శర్మ, సత్యం, ఉమాశంకర్ ,నరేష్, తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- కోదాడ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం:
- కోదాడను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం:
- మంత్రి ఉత్తమ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 9**

మునగాల:కోదాడ పురపోరులో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18వ వార్డు అభ్యర్థి ఉప్పగండ్ల శ్రీనివాసరావు గెలుపును కాంక్షిస్తూ వార్డులో పర్యటించిన మంత్రికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మున్సిపాలిటీకి నిధుల వరద వస్తుందని వివరించారు. శ్రీనివాసరావు వంటి కష్టపడే తత్వం ఉన్న నాయకుడిని గెలిపించుకుంటే వార్డు సమస్యలన్నీ తీరుతాయని అన్నారు. పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులందరినీ గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, గంట సత్యనారాయణ, ఉయ్యాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మధిరను రోల్ మోడల్గా తీర్చిదిద్దుతా

రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,ఫిబ్రవరి9 నీలగిరి వార్త ప్రతినిధి**

మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# స్వతంత్ర అభ్యర్థి జూకూరి విజయ అంజయ్య ప్రచారానికి

- కదం తొక్కిన12వ వార్డు ప్రజలు
- జూకూరి విజయ, అంజయ్య ప్రచారానికి విశేష స్పందన

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 9**

మునగాల:కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జూకురి విజయ,అంజయ్య చివరి రోజైన సోమవారం ప్రచారం ముమ్మరం చేశారు.వార్డులో భారీగా తరలివచ్చిన ప్రజల నుంచి గడప,గడపకు తిరుగుతూ తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించవలసిందిగా ప్రజలను కోరారు. తాము నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామన్నారు. వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందే విధంగా చొరవ తీసుకుంటానన్నారు.



# ప్రజాదరణ లేని వారే దుష్ప్రచారం చేస్తున్నారు

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 48వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వెలుగు వెంకన్నను వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణం 48వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు ప్రజాదరణ లేని నాయకులు వెలుగు వెంకన్న పై దుష్ప్రచారం చేస్తున్నారని , అటువంటి వారికి ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. గతంలో బిఆర్ ఎస్ పాలనలో అక్రమ వ్యాపారాలు చేసి, వ్యాపారులను బెదిరించిన నాయకులే అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి వెలుగు వెంకన్న మాట్లాడుతూ గెలిచే సత్తా లేని వారే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారికి ఈ నెల 11వ తారీఖున జరిగే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు. తాను మార్కెట్లో కూరగాయల వ్యాపారం చేస్తూ 10 మందికి ఉపాధి కల్పిస్తున్నానని, రైతులు వ్యాపారుల సంక్షేమ కోసమే తాను ఎల్లప్పుడూ పాటు పడుతున్నానని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు రోజులుగా మార్చురీలోనే మృతదేహం.. న్యాయం కోసం పోరాటం

**మర్రిగూడ, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 9:**

భార్య అక్రమ సంబంధాన్ని చూసి ఆత్మ హత్య చేసుకున్న బాలాజీ మృతదేహం మూడు రోజులుగా దేవరకొండ మార్చ్యూరు లోనే ఉంది.మృతుని పిల్లలకు న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు మూడు రోజులైనా ఆందోళన చేస్తూనే ఉన్నారు. సోమవారం సైతం ఉదయం నుండే మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట మృతుని పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపట్టారు. మండలంలోని వెంకేపల్లి గ్రామపంచాయతీలోని వెంకేపల్లి తాండ తండాలో ఈ నెల 3 న, మధ్యాహ్నం ఇంటిలోనే ఆత్మహత్యకు పాల్ప డిన బాలాజీ శనివారం ఉదయం మరణి ంచిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆదివారం ఉదయం మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ చేరుకుని స్టేషన్ ఎదుట బైఠాయించి రోడ్డును బ్లాక్ చేశారు. మృతుని పిల్లలకు న్యాయం చేయాలని లేని పక్షంలో దహన సంస్కారాలు నిర్వహించలేదని పోస్టు మార్టం కూడా వెళ్లకుండా స్టేషన్ ఎదుట చేపట్టిన ఆందోళన సద్దుమలిగినట్టే అణి తెల్లవారేసరికి మళ్లీ కుటుంబ సభ్యులు ఆందోళనకు తెరలేపారు. పోలీసులతో కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగుతు ఒడడంతో పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. మూడు రోజులుగా దేవరకొండ ఆసుపత్రిలోని మార్చురీ గదిలోనే మృతదేహం ఉండగా కుటుంబ సభ్యులు ఎవరు కూడా మార్చురీ దగ్గరికి వెళ్లకుండా న్యాయం కోసం పట్టు బడుతుండడంతో పోలీసులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. న్యాయం కోసం జరిగిన చర్చలు సఫలమైనట్టే కాగా, నింది తుని తరపు వారు ఎవరు కూడా ముం దుకు రాకపోవడంతో రోజుకు పెద్దమనిషి



వచ్చి ఇష్టారాజ్యంగా మాట్లాడుతుండడంతో మార్చురీలో శవం పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన జరుగుతుండడంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో రాకపోకలకు అంతరాయం జరుగుతుంది స్థానిక ఎస్సై కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కనకదుర్గ కాలనీలో రాత్రి ఓ ఇంట్లో రహస్యంగా పేకాట ఆడుతున్న

- పేకాట రాయుళ్లపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఏడుగురు నిందితులు వీరి నుండి 1,17,850రూపాయలతో పాటు 7మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగింత.



# ఆదర్శప్రాయుడు చింతల వీరయ్య

- చింతల వీరయ్య మృతి రైతులకు, వర్తక వాణిజ్య వ్యాపార రంగాలకు తీరని లోటు.......
- మాజీశాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 9**

మునగాల:చింతల వీరయ్య మృతి రైతులకు,వర్తక వాణిజ్య వ్యాపార రంగాల వారితోపాటు, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో గంధం బంగారు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విరయ్య సంస్మరణ సభలో వారు పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు లు వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీరయ్య వ్యాపార రంగంలో విలువలు పాటించి ఎంతో మందికి ఉపాధి కల్పించి ఆదర్శప్రాయంగా జీవించారాని ఆయన సేవలను స్మరించారు. ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను



భూతి తెలిపారు.ఈకార్యక్రమంలో విలాస కవి రామరాజు, కృష్ణంరాజు, బండారు పుల్లయ్య, బుర్రి శ్రీరాములు, సరికొండ హనుమంత రావు, కుట్టే శ్రీనివాసరావు, చల్లా వెంకటేశ్వరరావు, అర్వపల్లి హనుమంతరావు, కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ తల్లి దేవాలయ భూములను పరిరక్షించాలని

- ఖిలా వరంగల్ తహసిల్దారుకు వినతి పత్రం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శంభునిపేట బుడగ జంగాల కాలనీలోని మారెమ్మ తల్లి దేవాలయ భూములను కబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన బేడ బుడగ జంగాల కుల సంక్షేమ సంఘం నాయకులు.



# 17వ వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎవి ఎన్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 17 వ వార్డు అభ్యర్థి కుశీచం మహేశ్వరి సురేష్ గెలుపుకై భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ ఎవి ఎన్ రెడ్డి చింతలచెరువులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని భారతీయ జనతా పార్టీని గెలిపించవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దేశంలో అవినీతి లేని స్వచ్ఛమైన పాలనను నరేంద్ర మోడి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి ఎవి ఎన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నరేంద్ర మోడి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. మున్సిపాలిటీ లలో పార్కులు, హరితహారం లో చెట్లు డ్రైనేజీలు, పార్కుల్లో జిమ్ములు ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. రైతులకు యూరియా కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ ఆర్థికంగా బలమైన దేశంగా ఎదిగిందని, నేడు రక్షణ రంగంలో సొంతంగా ఎదుగుతుందని, రక్షణ ఉత్పత్తులు తయారు చేసే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి దేశం ఎదిగిందని అన్నారు. భారతదేశం యొక్క సమైక్యత, సమగ్రత కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక చట్టాలను తీసుకుని వచ్చి పని చేస్తుందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా కాశ్మీర్లో తీవ్రవాదం తగ్గి ప్రశాంతంగా మారిందని తెలిపారు. ముస్లిం మహిళలకు త్రి బుల్ తలాక్ నుంచి రక్షణ కల్పించే విధంగా చట్టం చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో



అక్రమంగా నివాసం వుంటున్న రోహింగ్యాలను కేంద్ర ప్రభుత్వం దేశం నుండి పంపించి వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్గొండ జిల్లా నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రంగరాజు రుక్మారావు, కర్నాటి కిషన్, వార్డు నాయకులు కుంచం సురేష్, ఐతగాని జనార్ధన్, కుంచం లింగరాజు, రేగట్టి రాజేష్, నవీన చారి, తుంగతుర్తి మహేష్ చారి, శివరాత్రి శ్రీకాంత్, కుంచం రవి తదితరులు పాల్గొన్నారు.

# 12వ డివిజన్‌లో షేక్ బాబుమియాల విజయకేతనం ఖాయం..!

- ప్రజా సమస్యలే అజెండాగా, అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్న హస్తం పార్టీ అభ్యర్థి

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: పిబ్రవరి 09:**



రామగుండం కార్పొరేషన్ లో ఉన్నటువంటి 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ బాబుమియా చేపట్టిన పాదయాత్రలు, ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తోంది. స్థానిక సమస్యలపై ఆయనకున్న పట్టు, ప్రజలతో ఉన్న మమేకత ఆయనను గెలుపు ముంగిట నిలబెడుతున్నాయి. డివిజన్‌లోని ప్రతి గల్లీలో షేక్ బాబుమియాకు మహిళలు హారతులు పడుతూ, యువత భారీ గజమాలలతో స్వాగతం పలుకుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్వచ్ఛమైన తాగునీరు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే తన ప్రాధాన్యత అని బాబుమియా స్పష్టం చేశారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ, పేద ప్రజల పక్షపాతిగా ఆయన గుర్తింపు పొందుతున్నారు.“నా 12వ డివిజన్ ప్రజల కష్టసుఖాల్లో తోడుండటమే నా లక్ష్యం. పదవి కోసం కాదు, ప్రజల సేవకుడిగా మీ ముందుకు వచ్చాను. చేయి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను. అని అన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరూ బాబుమియా వెంటే నడుస్తుండటం, క్షేత్రస్థాయిలో ఉన్న సానుకూల పవనాలు చూస్తుంటే 12వ డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొడుతూ, కేవలం అభివృద్ధి మంత్రంతోనే బాబుమియా ముందుకు సాగుతున్నారు.

# బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్

## కాంగ్రెస్ హామీలపైనే నేతల విమర్శలు

## సుడిగాలి పర్యటనలతో ప్రచారం ముగింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటీఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్‌లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సం గారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్దసంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పందనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷–లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం

- పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు.
- గృహలక్ష్మి ఇండ్లు ఇస్తామని మీ సొంత బిఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేశారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని నిర్వహించిన మీడియా మిత్రుల సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసురు పాషా, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని, 22 వార్డులను కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి & కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య తేడా పట్టణ ప్రజలు గమనిస్తున్నారని, ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ,త్రాగునీరు తో పాటు మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కాదని అధర్మారెడ్డి అని, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతుల కడుపు కొట్టిన వ్యక్తి అధర్మ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు గృహలక్ష్మి పేరుతో సొంత కార్యకర్తలను మోసం చేశారని, ఎన్నికల ముందు జీవోలు ఇచ్చి శంకుస్థాపనలు చేశారన్నారు. ఎన్నికల గురించి అవగాహన లేని దౌర్భాగ్య నాయకత్వం బి ఆర్ ఎస్ నాయకులదని టెండర్ల గురించి చల్ల కన్స్ట్రక్షన్ పేరుతో పేదల ఇండ్లు కూల కొట్టారని తమ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ డ్రైనేజీ



వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామన్నారు. టిఆర్ఎస్ నాయకులు రౌడీయిజం చేస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేసి వదిలేసారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్ బిల్లులను ఇప్పించామని, పనులు పూర్తవుతున్నాయని మార్చిలో ప్రారంభోత్సవం చేస్తామన్నారు. స్వయంగా కెసిఆర్ బిడ్డ కవిత గారే టిఆర్ఎస్ నాయకులు ఫోన్ టాపింగ్ చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన వాటర్ ట్యాంక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, నూతన సిసి రోడ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తదితర పనులను చేపట్టామన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఈసీ మెంబర్ గా దివ్వెల పూర్ణచందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

2026వ సంవత్సరానికి గాను వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 క్యాబినెట్ కమిటీ ఈసీ మెంబర్ గా వరంగల్ నగరానికి చెందిన ఏవివి వాకర్, జర్నలిస్టు దివ్వెల పూర్ణచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఏవివి కళాశాలలో జరిగిన వాకర్స్ ప్రమాణ స్వీకారోత్సవ వేదికపై జిల్లా గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పూర్ణచందర్ నియామక పత్రం అందుకున్నారు. నియామక పత్రం అందుకున్న దివ్వెల పూర్ణచందర్ ని వాకర్స్ ప్రతినిధులు తడక కుమారస్వామి, మామిడాల సుధాకర్, రాకం మనోహర్ బాబు, ఎల్ల గౌడ్, కస్తూరి రాజు, బరుపాటి గోపి, పబ్బ విశ్వప్రసాద్, పోలా ధనుంజయ, అనంతుల వేణు, సంపత్, పడిశాల నాగరాజు, ఎన్.నరసింహారావు, శ్రీనివాస్, వాకర్ మిత్రులు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందించారు.



# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం రోజున ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్థానిక పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ కమిటీ హాల్ కొత్తవాడలో అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 192 వరంగల్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవనం వారు, చిప్ప వెంకటేశ్వర్లు నేత, దోమల నాగేందర్ సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరములో 300 మంది బీద అనగారిన వర్గాల ప్రజలు ముఖ్యంగా బీద నేత కార్మికులు కంటి చికిత్సను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 192 వరంగల్ గవర్నర్ కుసుమ వాణి మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని రోగులను ఉద్దేశించి మాట్లాడారు: మన శరీరంలో నేత్రాలు అత్యంత ముఖ్య భూమిక నిర్వహిస్తాయని,నేత్ర సమస్యలతో బీదవారు అనేక కష్టాలు పడుతున్నారు. వారిని ఆదుకోవడమే మన ముఖ్య కర్తవ్యం అని అన్నారు. చిప్ప వేంకటేశ్వర్లు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ పేదలకు కంటి ఆపరేషన్ చేయుటకు ముందుకు వచ్చి కంటి ఆపరేషన్ కాంటాక్ట్ లెన్స్ తో సుమారుగా 50 వేల రూపాయల ఖర్చు ఆపరేషన్స్ పూర్తిగా ఉచితంగా రవాణా భోజన ఖర్చులు భరిస్తున్న శంకర హాస్పిటల్ హైదరాబాద్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత కంటి శిబిరానికి వచ్చిన మూడు వందల మంది బీద ప్రజలకు ఒక్కొక్కరిగా అందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. తగు సూచనలు చేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి శంకర కంటి ఆసుపత్రి వారు తమ హాస్పిటల్ కు తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారు. శిబిరం ముగిసిన తర్వాత



ఆపరేషన్లు అవసరమైన పేషంటులను తమతో వారి బస్సులోనే హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ఉచిత ఆపరేషన్ తర్వాత రెండు రోజుల తర్వాత ఆసుపత్రి వారు పేషంట్లను తిరిగి తీసుకొస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ నిర్వాహకులు, ఇంటర్నేషనల్ కమిటీ సభ్యులు అలై కుసుమ లింగమూర్తి , జూ ఎ స్త్ర అలై చిప్ప వెంకటేశ్వర్లు, , అలై డాక్టర్ మామిడి ఈశ్వరయ్య ఐసీసీ ,అలై పెంట కుమార్ వి డి జి 1 , అలై డాక్టర్ అనంతల రమేష్ వి డి జి 2 , గజ్జెల ఓంకార్ అలాగే అలై కోదాటి హేమలత డిసిఎస్ , అలై గాదె రాధిక డిసిటి , అలై దస్తగీర్ డిపిఆర్ఓ , అలై రంగు ఆది నారాయణ పి డి జి , అలై వాడిచెర్ల లక్ష్మణ్ జూఎష్ , అలై స్రవంతి =జ అలయన్స్ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ జన్మదిన వేడుకలను వరంగల్ జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బొల్లా ఈశ్వర్ ఆధ్వర్యంలో వరంగల్ బస్ స్టాండ్ రైల్వే స్టేషన్ కూడలిలో ఉన్న చిరు వ్యాపారుల కోలాహలంతో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ వేడుకల్లో వరంగల్ బస్ స్టాండ్ ఆటో యూనియన్ రైల్వే స్టేషన్ యూనియన్ నాయకులు , స్థానిక చిరు వ్యాపారులు రాజన్న, వాసు బాబు, రణదీప్, శ్రీధర్, నరేష్, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

- పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించదానికి సిద్ధంగా ఉన్నారు.
- పరకాల పట్టణాభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతో సాధ్యం.
- మోసపూరిత బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకుల మాటలను నమ్మవద్దు.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకి ఓటు వేయాలని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని, గత ప్రభుత్వ పాలకుల వలనే పరకాలణ పట్టణం వెనుకబడిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉండే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. పట్టణంలో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు మరిన్ని వసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 వంట గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ చీరలు, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.



# మాఘమాస సోమవారం సందర్భంగా

- శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఆకారపు గుడిలో విశ్వేశ్వర స్వామికి కనుల పండుగగా అన్నాభిషేకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మాఘమాసం సోమవారం పురస్కరించుకొని శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం ఆకారపు వారి గుడిలో కాశీ విశ్వేశ్వరస్వామివారికి కన్నుల పండుగగా అన్నాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్ కుమార్ స్వాతి దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఆలయ ఈవో పి కిషన్ రావు పాల్గొన్నారు. భక్తులు అన్నాభిషేకం హారతి సమర్పించి హరహర మహాదేవ అంటూ నినాదాలు చేస్తూ పరవశించిపోయారు. శివరాత్రికి ముందు వచ్చినటువంటి సోమవారం పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగింది .భక్తులు శివరాత్రికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో అనంతుల మల్లికార్జున్ మాడిశెట్టి వేణుమాధవ్ బండారు ఫణిభూషణ్ పద్మజ స్వర్ణ రమా మాధురి విజయ మొదలగు భక్తులు పాల్గొన్నా.



# ఆర్ట్స్ కళాశాలలో ఆర్డీ విద్యార్థులకు ఘన సత్కారం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్సిసి ఎయిర్ వింగ్, ఆర్మీ గ్రూపులకు చెందిన 6 మంది విద్యార్థులు న్యూఢిల్లీలో 2026 జనవరిలో జరిగిన గణతంత్ర దినోత్సవ ఎన్సిసి కవాత్‌లో పాల్గొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. సోమవారం కళాశాలకు చేరుకున్న విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఎన్సిసి క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, కఠిన సాధన ద్వారానే జాతీయ స్థాయి అవకాశాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఆర్ట్స్ కళాశాల నుంచి 6 మంది విద్యార్థులు ఆర్ డి క్యాంపుకు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్ డి క్యాంపులో పాల్గొన్న ఎండి బాబా, ఈ శ్రీనాథ్, కే ప్రమోద్, వై ప్రవీణ్, కే జై రామ్, బి శైలేశ మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియ కఠినమైందని, నిరంతర సాధనతో పాటు పరేడ్‌లో చూపిన ప్రతిభ ఫలితంగా ఈ అవకాశం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నహీదా పర్వీన్, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీనివాస్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.




# పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

- కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం

**హైదరాబాద్,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు. ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు.

# పార్లమెంటుకు తాళం వేయండి రాజనాల శ్రీహరి డిమాండ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం పార్లమెంటు రాహుల్ గాంధీ ప్రసంగిస్తున్న సమయంలో మైక్ కట్ చేసి బయటకు పంపించడం అప్రజాసికం అని రాజనాల శ్రీహరి అన్నారు ప్రతిపక్ష నేత నోర్లు ముగిస్తున్నారు అఖిలేష్ యాదవ్ చాలామంది ప్రతిపక్ష నేతల నోరులు మూయిస్తున్నారు బిజెపి ఎంపీల మాట స్పీకర్ వింటున్నాడు స్పీకర్ తన బాధ్యత భారత రాజ్యాంగం వ్యతిరేకిస్తున్నాడు అని వెంటనే పార్లమెంటు మాట్లాడే అవకాశం రాహుల్ ఇవ్వాలని దేశ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రశ్నించాలి అని లేని పక్షంలో పార్లమెంటుకు తాళం వేయాలని రాజనాల శ్రీహరి డిమాండ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ జహీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు కాదు..బిఆర్ఎస్‌కు ఓటేయండి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్

**సంగారెడ్డి,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

మున్సిపల్ ఎన్నికల వేళ పతాన్‌చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్న మహిపాల్ రెడ్డి, పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి సహా కొందరు అనుచరులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తమ నియోజకవర్గానికి ఎలాంటి ప్రయోజనాలు రాలేదన్న కారణంతో.. మహిపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఆయన అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరతారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మహిపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 40వ డివిజన్ నూతన కాలనీల మౌలిక వసతుల కొరకు

- గ్రీవెన్స్ సెల్లో కమిషనర్ కు వినతి పత్రం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

40 వ డివిజన్ లో నూతనంగా వెలిసిన ప్రాంతాలలో రోడ్లు అధ్వానంగా ఉన్న చోట్ల నూతనంగా రోడ్లు వేయాలని మంచి నీటి కొరకు పైపులైను నిర్మాణం చేపట్టాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గ్రీవెన్స్ సెల్ లో వరంగల్ మహానగర పాలక సంస్థ చాహత్ బాజ్పాయి కివినతి పత్రం ఇచ్చినారు స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన సిసి రోడ్ ను వరంగల్ మహా నగర పాలక సంస్థ ఇంజనీర్లు లీకేజీలను అరికట్టుటకు చెట్టోళ్లగడ్డ వద్ద రోడ్డును త్రవ్వి వదిలి వేసినందున ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఉర్సు దర్గా సిఆర్పి భవన్ దగ్గర గల స్నేహ చికెన్ సెంటర్ వద్ద రోడ్డు ఎగుడు దిగుడుగా ఉందని స్మార్ట్ సిటీ అధికారులు ర్యాంపు వేయడం మరిచినారని దీనివలన ప్రతినిత్యం నలుగు రు లేదా ఐదుగురు ప్రమాదాలకు గురి అవుతున్నారని సతీష్ విగ్రహం వద్ద అండర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్ట నందున దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివిజన్లో గత నాలుగైదు సంవత్సరాల క్రితం ఏర్పడిన కాలనీలలో మంచినీటి పైపులైన్లు లేక ప్రజలు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముకుంద కాలనీ నుండి ఓపెన్ ఆడిటోరియం మంకీ ఫుడ్ కోర్ట్ జగదాంబ కాలనీ మీదుగా ఉర్సు బైపాస్ రోడ్ వరకు రోడ్డు అంతయు కంకర తేలి ఎగుడు దిగుడుగా ఉందని ఇట్టి రహదారి గుండా వందలాది వాహనంలు స్కూలు బస్సులు వెళ్ళుచున్నాయని ఇట్టి కంకర రోడ్డును సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కమిషనర్ చాహత్ బాజ్పాయి కి వివరించగా వెంటనే కమిషనర్ స్పందించి పైన పేర్కొనబడిన పనుల విషయం పరిశీలించి తగు ప్రణాళిక రూపొందించాలని ఏఈ సౌజన్య ను ఆదేశించినారు.



# పాతూరి సాధనకు డాక్టరేట్ పట్టా ప్రదానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, శ్రీనగర్ గ్రామానికి చెందిన పాతూరి సాధన కు జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా లభించింది .ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 56, 57, 58వ బ్యాచ్‌ల కంబైన్డ్ కాన్వకేషన్ కార్యక్రమం సోమవారం రాజేంద్రనగర్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాధన గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. గమనార్హమైన విషయం ఏమిటంటే, ఆమె ఇదే విశ్వవిద్యాలయంలో బీఎస్సీ, ఎమ్మెస్సీతో పాటు పీహెచ్‌డీ వరకు విద్యను పూర్తి చేయడం. సాధన తల్లిదండ్రులు పాతూరి నరసింహారావు శారద తమ కుమార్తె సాధించిన ఈ ఘన విజయాన్ని తమ జీవిత కష్టాలకు దక్కిన ఫలితంగా అభివర్ణిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, సాధన భర్త మధుర గీత్, మామగారు రావెల్ల రామారావు (వరంగల్ స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్, లక్ష్మీ మెగా టౌన్షిప్), అత్తయ్య సుగుణ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సాధన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా ఉన్నత విద్యలో రాణించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.




# ఘనంగా కాలాష్టమిని పురస్కరించుకొని కాలభైరవుడికి విశేష పూజలు

- ప్రధాన పురోహితులు క్రాంతి శర్మ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మార్గశిర మాసం బహుళ అష్టమి (కాలాష్టమి) ని పురస్కరించుకొని వరంగల్ బస్టాండు దగ్గర గల శ్రీ భూదేవి నీలాదేవి సమేత గోవిందరాజ స్వామి దేవస్థానం క్షేత్రపాలకుడైన భైరవి సమేత కాలభైరవ స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు క్రాంతి శర్మ ఆధ్వర్యంలో భైరవి భైరవ స్వామి కి అంగరంగ వైభవంగా పూజలు జరిగాయి. ఈ సందర్భంగా పురోహితులు క్రాంతి శర్మ మాట్లాడుతూ సమస్త మంత్ర శాస్త్రాలకు భైరవుడు అధిపతి అని అష్టమి రోజున భైరవుని ఆరాధన కష్టాలను దూరం చేస్తుంది అని అన్నారు. ఈ కలియుగంలో భైరవుని ఆరాధన ఎంతో శ్రేయస్కరమని అన్నారు. భక్తులు తమ కష్టాలు పోవడానికి భైరవునికి ప్రీతిపాత్రమైన కూష్మాండబలితో దీపారాధన చేయడం చాలా విశేషమని తెలిపారు అక్కడి వచ్చిన భక్తులతో గోత్రనామాలతో పూజలు జరిపించి కూస్మాండ దీపాలు పెట్టించారు అనంతరం మహా మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.



# ఎంజీఎం సూపరిండెంట్ కు సమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందించిన

- శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్, సిబ్బంది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం ఎంజీఎం హాస్పిటల్ ని ఎం జీఎం లో పనిచేస్తున్న మూడు విభాగాల కార్మికులు శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డులు సూపరిండెంట్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది కార్మికుల యొక్క సమస్యలను మర్యాద పూర్వకంగా కలిసి లెటర్ రూ పకంగా ఇవ్వడం జరిగినది వినతి పత్రంలో ముఖ్య ఉద్దేశము ఎంజీఎం హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న ఫోర్త్ క్లాస్ ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ప్రభుత్వం ఎలాంటి ప్రభుత్వ పోస్టు ఫోర్త్ క్లాస్ కు సంబంధించి నటు వంటి ఇచ్చిన గాని 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ నియమించి వారు ఇన్ని సంవత్సరాలు కష్టపడేందుకు ఎంజీఎం లో శ్రమను నమ్ముకున్నందుకు కరోనా కష్టకాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేసినందుకు ఎంజీఎం లో ఎలాంటి ఫోర్త్ క్లాస్ పోస్టు వచ్చినా గాని అందులో వారికి అవకాశం కల్పించాలని దీమీా ఎంజీఎం బ్రాంచ్ యూనియన్ తరపున సూపరిఒడెంట్ కోరడం జరిగినదని తెలిపారు. అలాగే ఎంజీఎం లో పనిచేస్తున్న మూడు విభాగాల కార్మికులను ×ఖీమీా కార్మికుల ందరికీ తీసుకోవాలి తీసుకోవాలని కార్పొరేషన్ పరిధిలో తీసుకొని కాంట్రాక్ట్




విధానం లేకుంటే కార్పొరేషన్ నుండి ప్రభుత్వమే జీతాలు వేసే విధంగా ఎంజీఎం సూపరిండెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వాలని ×ఖీమీా కింద పని చేస్తున్న కార్మికులందరికీ చేర్పించినట్టయితే కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కలుగుతుంది దీన్ని సూపరిండెంట్ ఖచ్చితంగా ప్రభుత్వానికి నివేదిక నివేదిక ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తుల సుధాకర్ గౌర్రె నాగరాజ్ మంజుల సరిత జానకి జ్యోతి పుష్ప శ్యాము విజయ్ లక్ష్మణ్ రాజు ఇంద్ర పవన్ అరుణ్ విజయ రంజిత్ అశోక్ రాజ్వీర్ శేఖర్ తదితర కార్మికులకు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమశీ

- అందరికీ విద్య పేరుతో కొందరికే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులది.
- ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్ర..- యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి..- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ బస్ స్టాండ్ రోడ్డులోని గిర్మాజిపేట గాంధీ భవన్ లో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా 26వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో రేషనలైజేషన్ పేరుతో 3,680 ప్రభుత్వ పాఠశాలల మూసివేయాలని చూస్తున్నారని, విద్యాసంస్థలు ప్రారంభమై ముగింపు దశకు వచ్చిన విద్యార్థులకు న్యాయమైన వసతులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాసర విద్యార్థుల బాధలు తీర్చలేని స్థితిలో పాలకులు ఉన్నారని, ఆశ్రమ విద్యాసంస్థల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు అల్లాడుతున్నారని దీనికి కారణాలేమిటో ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేస్తాలేదని ఆరోపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం




ఆడుతున్న అధికారులను ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు. జూనియర్ కళాశాల్లో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ , సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యాలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యాశాఖ చోద్యం చూస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదాళ్ళ శరత్, జిల్లా కమిటీ సభ్యులు శివ కుమార్ పవన్ అభిరామ్ శ్రేయాస్ ప్రభాస్ రాజు సంతోష్ రాకేష్ నిఖిల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమశీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి- ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి9:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి



తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 9:**

మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని కలెక్టర్ అన్నారు. ఫిబ్రవరి 9న సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 295 పోలింగ్ అధికారులు, 295 ఏపీఓ, 910 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 26 మంది జోనల్ అధికారులు, 38 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 12 వీఎస్ టీ, 12 వీవీటి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏ ఇఓలు,10 అకౌంటింగ్బృందాలు ఏర్పాటుచేశామన్నారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 56 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ కి పెద్ద తండా లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మున్సిపాలిటీకి ఖాజీపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా మున్సిపాలిటీకి వైరాలోని వెటర్నరీ ఆసుపత్రి, సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీ లో 28830, మధిర లో 25679, వైరా లో 24689, ఎదులాపురం లో 45256,



కల్లూరు మునిసిపాలిటీ లో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. పోలింగ్ నిర్వహణకు సత్తుపల్లి లో 47, మధిరలో 44, వైరాలో 41, ఎదులాపురం లో 69, కల్లూరు లలో 40 మొత్తంగా 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - పిఆర్ పిఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 9:**

ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ కు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్పిఏ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పిఆర్టియు సంఘ కార్యాలయంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సీనియర్ కార్యకర్త సాదు లక్ష్మణరావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మోత్కూరు మధు మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామినేని హిమవంతరావు కుమారుడు సామినేని రమేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. పి ఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ జిపిఎఫ్, జిఐఎస్, సరెండర్ లీవ్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని,పిఆర్సి ను వెంటనే ప్రకటించాలని, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేసి, హెల్త్ కార్డ్స్ ని అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ వై వి , పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, కందుల వెంకట నరసయ్య, చిత్తలూరి ప్రసాద్, గుడిపూడి శ్రీనివాస్, లింగం సతీష్, వినోద్, పి కొండలరావు ,కొత్త శ్రీనివాస




రావు, ఎం సీతారామయ్య, జగన్మోహన్రావు, మోహన్ దాస్, సైదయ్య, జి. నారాయణ, ఎస్ జగన్ మోహన్ రావు, తాత రాఘవయ్య, వీరభద్రరావు, దామోదర్ రెడ్డి, ఎం కాంతారావు, నాగేశ్వర రావు, మాధవరావు, పెద్ద సంఖ్యలో పిఆర్పిఏ మరియు పిఆర్టియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యాద్గార్ పూర్ గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

**కోటగిరి, ఫిబ్రవరి 10, నీలగిరి వార్త ప్రతినిధి .**

కోటగిరి మండలం యాద్గార్ పూర్ గ్రామంలో ఉచిత గర్భకోశ. చికిత్సశిబిరం నిర్వహించడం జరిగింది ఈ యొక్క శిబిరంలో గ్రామ సర్పంచ్ ఎస్కె గౌస్ ప్రారంభించారు .ఈ యొక్క శిబిరంలో గర్భకోశ చికిత్స వ్యాధుల పశువులకు 36,సాధారణ చికిత్సలు 12 ,నట్టల నివారిణి 22 మొత్తం 70 పశువులకు గాను పశుఘనాభివృద్ధి సంస్థ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ యొక్క శిబిరములో మండల పశువైద్యాధికారి డాక్టర్ సి.హెచ్ సురేష్ కుమార్ గారూ 70 పశువులకు గాను పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది ఈ యొక్క శిబిరంలో సుధీర్ గౌడ్ సూపర్వైజర్ తిరుపతి గోపాల మిత్రులు తుకారం ,నాగేష్, సాయిలు, మైత్రి రాజేష్, సిబ్బంది భూమేష్ ,సతీష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు నర్సబాయమ్మ మృతి

## - నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 9:**

అమరజీవి గండ్లూరి కిషన్ రావు సతీమణి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు బాణాపురం మాజీ సర్పంచ్ కామ్రేడ్ గండ్లూరి నర్సుబాయమ్మ (80) సోమవారం ఖమ్మంలోని వారి స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు అప్పటి ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు యోధుడు వీర తెలంగాణ రైతాంగ పోరాటయోధుడు కామ్రేడ్ గండ్లూరి కిషన్ రావు బాణాపురం ఏరియాలో పేద ప్రజల పక్షాన కూలి రేట్లు పెంపుదల కోసం కుండ కొలతల్లో తేడాకు వ్యతిరేకంగా పోరాడినటువంటి నాయకుడు ప్రజల పక్షాన రైతుల పక్షాన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి నాయకుడిగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న నాయకుడిగా ఖమ్మం తాలూకాలో కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన కామ్రేడ్ గండ్లూరి కిషన్ రావు భూస్వాములు అత్యంత దారుణంగా సర్పంచ్ గా ఉన్న సమయంలోనే చంపి వేయడం జరిగింది ఆ తర్వాత కాలంలో భర్త ఆశయాలను ముందుకు తీసుకోవడం కోసం ఆమె రాజకీయంలో పాల్గొన్నది సిపిఎం పార్టీలో పోషిస్తూ బాణాపురం గ్రామ సర్పంచిగా గండ్లూరి నర్సుబాయమ్మ తన భర్త ఏ ప్రజల కోసం అయితే పోరాడిండు ఆ ప్రజల పక్షాన పని చేస్తూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవటంలో ముందు భాగాన నిలిచారు ఆమె దాదాపు ఒక దశాబ్ద కాలం పాటు బాణాపురం గ్రామ సర్పంచ్ గా ఆ గ్రామ ప్రజలకు ఆ ప్రాంత ప్రజలకు సిపిఎం పార్టీ తరఫున సేవలు అందించారు. పేదల పక్షాన పని చేసినటువంటి వ్యక్తి గండ్లూరి నర్సుబాయమ్మ ఆమెకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరఫున వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, నాయకులు బొగ్గువీటి సరళ , బండి రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ఎమ్మెస్ సుబ్బారావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ , కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి పద్మ, సాహెబ్, కె నవీన్ రెడ్డి, బోడపట్ల సుదర్శన్ ఎస్ కే ఫకీర్ సాబ్ , సిహెచ్ వీరభద్రం జే వెంకన్న బాబు పగడాల నాగేశ్వరరావు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.



# తోట లక్ష్మీబాయి 13వ వర్ధంతిని పురస్కరించుకొని కోటగిరి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**కోటగిరి, ఫిబ్రవరి 10, నీలగిరి వార్త ప్రతినిధి.**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం గ్రామ చావిడి ఆవరణలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బర్ల మదుకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోట శ్రీకాంత్ మాట్లాడుతూ. మా తల్లిగారు కీర్తిశేషులు తోట లక్ష్మీబాయి స్వర్గస్తురాలై నేటితో 13 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ఉండాలని మా అమ్మగారు అనేదని మా అమ్మగారి మాటలు నిజం చేస్తూ నేటి రోజున గ్రామ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని... ఆస్తులు ముఖ్యం కాదు ఆరోగ్యం ముఖ్యం అని మా అమ్మగారు ఎల్లప్పుడూ అనే మాటలను ఈ కార్యక్రమం ద్వారా మా అమ్మ మాటలు నిజం చేశానని ఆయన భావోద్వేగంతో తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిలంలో సుమారు 200 మంది పేద ప్రజలకు బిపి. షుగరు, ఈసీజీ, థైరాయిడ్, వెయిట్, ఆర్ బి సి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని డాక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, తోట సాయిలు కూచి శ్రీనివాస్, కూచి సుభాష్ మొతి పేట రాజయ్య, కోయగూరు సాయిలు, ఎల్లుట్ల పోతయ్య,గర్దాస్ గంగాధర్, నరేష్ యాదవ్, గాండ్ల వీరేశం, హాస్పిటల్ సిబ్బంది అశ్విని, మోహన్, రవి, బాన్స్వాడ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోట శ్రీకాంత్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలి

## - టి పి ఆర్ పి ఏ డిమాండ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**ఫిబ్రవరి 9:**

ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసిఏసన్స్ పిలుపుమేరకు టిపిఆర్టిఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్దగల పిఎఫ్ కార్యాలయం వద్ద ఈపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు గోపీచంద్ అధ్యక్షత వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి మల్లికార్జునరావు మాట్లాడుతూ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రకటనకే పరిమిత అవుతున్నాయి తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఈ సమస్య సాధించాలంటే పోరాటాలు మాత్రమే మార్గమని తెలిపారు. టి ఏ పి ఆర్ పి ఏ జిల్లా కోశాధికారి టివిఎన్ రావు మాట్లాడుతూ లక్షలాది ఈపిఎస్ పెన్షనర్స్ డిమాండ్ పరిష్కారంలో మానవత్వం లోపించిదని ఈపీఎస్ పెన్షన్ స్కీం పూర్తిగా విఫలమైందని ఫలితంగా 85 లక్షల ఈపిఎస్ పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కనీస అవసరాల తీరక అత్యంత దయ నీయమైన జీవితాన్ని గడుపుతున్నారని వారిలో 30 లక్షల మంది కేవలం 1000 రూపాయలు అంతకన్నా తక్కువ పెన్షన్ తో జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు ఈ స్కీం ప్రవేశపెట్టి మూడు దశాబ్దాల గడిచిన పెన్షన్ పెరగలేదని తెలిపారు 30 సంవత్సరాలుగా చేస్తున్న విజ్ఞప్తులు ఉద్యమాలు ఆందోళనలు కేంద్ర ప్రభుత్వం లో ఎటువంటి మార్పు తీసుకు రాలేదని కావున పోరాటాల ద్వారానే మనం ఈ సమస్యను సాధించాలని తెలియజేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఈపీఎస్ కమిషనర్ సమస్యలను గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కమిటీలతో కాలం గడుపుతుందని సమస్యను పరిష్కరించలేదని దానికి అనుగుణంగానే ఈరోజు రాష్ట్ర కమిటీ




పిలుపుమేరకు పిఎఫ్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందని ఆ పిలుపులో భాగంగా హాజరైన మీ అందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నాను ప్రధాన డిమాండ్ అయిన కనీసం 9000 ఇవ్వాలి. అర్హత కలిగిన టెన్షనర్ లందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని పెన్షనర్స్ మరియు వారి జీవిత భాగస్వామికి ఉచిత వైద్య సౌకర్యాలు అందించా లని అదే క్రమంలో నిత్యవసర వస్తువులు సరసమైన ధరలకు అందించాలని పెన్షన్ నిధులు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు ఈపీఎస్ పెన్షన్ల ఆకలి కేకలు ధర్నాలో ఇండియన్ లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు వంజాకుల లక్ష్మీనారాయణ సిఐటియు జిల్లా నాయకులు తిరుమల చారి పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి జిల్లా నాయకులు గణపతి నెల్లూరు వీరబాబు రవికుమార్, కె.వి.రామారావు, సీనియర్ నాయకులు శ్రీరాములు మధుసూదన్ రావు వాసిరెడ్డి ఈపిఎస్ పేన్షనర్స్ పాల్గొని జయప్రదం చేశారు.

# 18 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ నర్సయ్య కు 16 వ వార్డులో కొండ కనుకయ్యను మద్దతుగా చల్మెడ ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 18 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ నర్సయ్య కు 16 వ వార్డులో కొండ కనుకయ్యను మద్దతుగా చల్మెడ లక్ష్మి నరసింహారావు ఇంచార్జ్ బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ప్రచారం చల్మెడ లక్ష్మి నరసింహారావు ప్రచారం అనంతరం జరిగిన సభలో 16 వ వార్డులో కొండ కనుకయ్యను,18 వ వార్డులో కొండ నర్సయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి 16,18 వార్డులలో గతంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొండ కనకయ్య,కొండ నర్సయ్యలను గెలిపించి మరోమారు మున్సిపల్ కు పంపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది! చల్మెడ లక్ష్మి నరసింహారావు అని తెలిపారు కొండ నర్సయ్య ను గెలిపించాలని వార్డులో భారీ ర్యాలీతో నినాదాలు చేస్తూ ఇంటింట కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు ప్రచారం నిర్వహించారు.







# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఈ నెల 11 న పోలింగ్, 13 న కౌంటింగ్ సందర్భంగా సెలవు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ మేరకు కామారెడ్డి జిల్లాలో 2026లో నిర్వహించనున్న మునిసిపాలిటీలకు 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తెలిపారు.పోలింగ్ తేదీ 11.02. 2026 (బుధవారం) కాగా, ఓట్ల లెక్కింపు 13.02.2026 (శుక్రవారం) నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున కామారెడ్డి, యెల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మునిసిపల్ ఎన్నికల నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించబడిందన్నారు. పోలింగ్‌కు ముందు రోజు 10.02.2026 మరియు పోలింగ్ రోజు 11.02.2026 నాడు పోలింగ్ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవు వర్తిస్తుందని తెలిపారు.అలాగే ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే విద్యా సంస్థలకు 12.02.2026 మరియు 13.02.2026 నాడు స్థానిక సెలవు ప్రకటించినట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కర్మాగారాలు, సంస్థల ఉద్యోగులకు పోలింగ్ రోజున స్థానిక సెలవు మంజూరు చేయడంతో పాటు దుకాణాలు, వాణిజ్య సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించాలని సూచించారు. సంబంధిత అధికారులు ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# 8వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా..!!

## - ఏసి గుర్తు అభ్యర్థి సిద్ధి శ్రీధర్..

**నిలగిరివార్త ప్రతినిధి ఎల్లారెడ్డి :**

**ఫిబ్రవరి 09:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని అభ్యర్థి సిద్ధి శ్రీధర్ తెలిపారు. ఎయిర్ కండిషనర్ (ఏసి) గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.వార్డులో కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుంటూ, ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. 8వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.




**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:**

๓ "8వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి" అని ప్రజలను కోరారు.

# 27వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా..!!

- ఏసి గుర్తు అభ్యర్థి అయేషా వాజీద్ ఖాన్..

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 09:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని అభ్యర్థి అయేషా వాజీద్ ఖాన్ తెలిపారు. ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.డివిజన్‌లో కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుంటూ, ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. 27వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “27వ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి“ అని ప్రజలను కోరారు.






# ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎల్లారెడ్డిలో ఫ్లాగ్ మార్చి నిర్వహించిన పోలీసులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఆర్డిఓ పార్థ సింహారెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ 50 మంది బలగాలతో కలిసి ఎల్లారెడ్డి పట్టణంలోనీ వార్డుల్లో, గండిమసానిపేట లింగారెడ్డి పెట్, శివారు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం కలిగేలా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటిడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువుల అక్రమ



రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్లు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, రూ.50వేల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,సీఐలు , ఎస్ఐలు , పోలీస్ బలగాలు, సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసారి మా ఓటు శ్రావణి శ్రావణ్ యాదవ్‌కే..!!





- 60వ డివిజన్‌లో బీజేపీ దూకుడు..
- శ్రావణి శ్రావణ్ యాదవ్ జోరు ప్రచారం..

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 09:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. డివిజన్‌లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులు శ్రావణి శ్రావణ్ యాదవ్ చేపడుతున్న దూకుడు ప్రచారం ప్రజల్లో విశేష స్పందనను రాబడుతోంది.ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, పోరు ‘వన్ సైడ్’గా మారుతోందన్న అభిప్రాయం స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతోంది. గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న అభ్యర్థులు, ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు.

**ప్రజల సమస్యలే ప్రధాన అజెండా**

డ్రైనేజీ సమస్యలు, చెడిపోయిన రోడ్లు, తాగునీటి కొరత, పారిశుధ్య లోపాలు వంటి మౌలిక వసతుల అంశాలపై శ్రావణి శ్రావణ్ యాదవ్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ప్రతి ఇంటి వద్ద ఆత్మీయంగా మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంపై భరోసా ఇస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు.

**బీజేపీ హవాతో మార్మోగుతున్న వీధులు**

డివిజన్ అంతటా బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో వీధులు మార్మోగుతుండ టంతో బీజేపీ బలం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఉత్సాహభరిత వాతావరణం రాజకీయంగా డివిజన్‌ను హాట్ టాపిక్‌గా మార్చింది.

**ప్రజల స్పష్టమైన స్వరం**

డివిజన్ ప్రజలు బహిరంగంగానే “ఈసారి మా ఓటు శ్రావణి శ్రావణ్ యాదవ్‌కే” అంటూ ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే తమ ఎంపిక అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# అభివృద్ధే లక్ష్యం ఉంగరం గుర్తుతో కొత్త దిశగా 26వ డివిజన్..!!

- ఇంటింటా ప్రచారం ఉంగరం గుర్తుకు పెరుగుతున్న మద్దతు..

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 09:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో మార్పు గాలి వీచుతోంది. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ, పరిష్కారాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉంగరం గుర్తు అభ్యర్థి కోయ అనిత విజయ్ చౌదరి జంటకు ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభిస్తోంది. డివిజన్‌లో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు.ఇంటింటా ప్రచారం చేస్తూ, మహిళలు, యువత, వృద్ధుల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారాలు చూపే దిశగా ముందుకెళ్తున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది. “డివిజన్ అభివృద్ధే మా లక్ష్యం ప్రజల నమ్మకమే మా బలం“ అంటూ కోయ అనిత విజయ్ చౌదరి ప్రజలకు భరోసా ఇస్తున్నారు.26వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దాలంటే, నిజాయితీగల నాయకత్వం అవసరమని, అందుకోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి కోయ అనిత విజయ్ చౌదరిని గెలిపించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.




# పి ఆర్ టి యు టిఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రక్తదాన శిబిరం ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పి ఆర్ టి యు, టిఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కామారెడ్డి జిల్లా పి ఆర్ టి యు భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ అధ్యక్షత వహించారు.ఈ రక్తదాన శిబిరానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 153 మంది ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు రక్తదానం చేసి మానవతా విలువలకు ప్రతీకగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, “పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించడమే కాకుండా, సమాజానికి అవసరమైన ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశాన్ని కల్పిస్తున్న పి ఆర్ టి యు సేవాభావం ప్రశంసనీయం. గతంలో కూడా పి ఆర్ టి యు సంఘం వరద సహాయ నిధికి రూ.7 లక్షలు విరాళంగా అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొందిస్తాయి” అని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ,“పి ఆర్ టి యు సంఘం 50 ఏళ్ల చరిత్రలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు, సమాజ సేవను కూడా లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని” ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మాట్లాడుతూ,“పి ఆర్ టి యు సంఘం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రెండు సార్లు గవర్నర్ గారి ప్రశంసలు




అందుకోవడం గర్వకారణం. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం అత్యంత అవసరమైందని” పేర్కొన్నారు.రక్తదాన శిబిరం అనంతరం, ఇటీవల మధ్యకాలంలో పదవీ విరమణ పొందిన పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయులను, కామారెడ్డి జిల్లా పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కుశాల్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుశాల్, ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ఓ రాజు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర బాధ్యులు మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలింగ్ హాలిడేస్ ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్లా వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరీమా అగ్రవాల్ తెలిపారు.ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# నిర్భయంగా ఓటు వేయండి!

- నిష్పక్షపాత ఎన్నికలే ధ్యేయం: కామారెడ్డిలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత!.- ప్రచార గడువు ముగిసిన తర్వాత ప్రచారం నిషేధం - నిశ్శబ్ద కాలం (సాఇశ్రీవత్రావతీఖశీస) తప్పక అమలు
- సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పరిశీలన.
- ప్రలోభాలకు గురికావద్దు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి భారీ ‘ఫ్లాగ్ మార్చ్‘ నిర్వహించారు. పట్టణంలోని శిశు మందిర్ స్కూల్ నుండి ప్రారంభమైన ఈ కవాతు న్యూ బస్ స్టాండ్, నిజాంసాగర్ రోడ్, బడా మసీద్, పాన్ చౌరస్తా, డెయిలీ మార్కెట్, బాంబే క్లాత్ స్టోర్, రైల్వే స్టేషన్ మరియు సిరిసిల్ల రోడ్డు మీదుగా రాజీవ్ పార్క్ వరకు కొనసాగింది. అదేవిధంగా, బాన్సువాడ డిఎస్పీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో కూడా పోలీసు బలగాలతో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల వేళ ప్రజల్లో మరింత భద్రతాభావం పెంపొందించడం, నమ్మకాన్ని కలిగించడం మరియు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందనే సందేశాన్ని ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించబడతాయని, ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం మరియు పోలీసులకు అందించే సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తూ, నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగుస్తుందని, ఆ తర్వాత అభ్యర్థులు లేదా మద్దతుదారులు ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మరియు కీలక ప్రాంతాలు నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని, ప్రతి కదలికను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తామని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. చివరగా, ఓటర్లు మద్యం, డబ్బు, బహుమతులు వంటి ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా అసత్య ప్రచారాలు చేయవద్దని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే వరకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ భారీ ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, ఎస్హెచ్ఓ నరహరి, రూరల్ సీఐ రామన్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా, బిచ్కుందలో జరిగిన కవాతులో బాన్సువాడ డిఎస్పీ విట్టల్ రెడ్డి, సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముఖ్య సూచనలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ఫిబ్రవరి 9 సాయంత్రం నుండి ప్రచారాలకు నిషేధం విధించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.

1. ప్రచారంపై నిషేధంఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికల ముగిసే వరకు, నాలుగు మున్సిపాలిటీలలో ఏవైనా బహిరంగ ఎన్నికల ప్రచారాలు, సమావేశాలు, ఊరేగింపులు మానవీయంగా నిషేధించబడ్డాయి. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసిసి బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలనీ కలెక్టర్ సూచించారు. 2. మద్యం, కల్లు దుకాణాల మూసివేత మున్సిపల్ పోలింగ్ దృష్ట్యా, ఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసే వరకు, మద్యం కల్లు దుకాణాలను మూసివేయాలని అలాగే, ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరుగుతున్న సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయడం, డ్రై డే అమలు కొనసాగించడం తప్పనిసరి అని తెలిపారు.

**3. ఓటింగ్ కోసం గుర్తింపు కార్డులు**

ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమయంలో, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు.



**అందులో ముఖ్యమైనవి:**

ఓటర్ కార్డు ఆధార్ కార్డు ఉపాధి హామీ జాబ్ కార్డు ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్ కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు లేబర్ గుర్తింపు కార్డు ఇండియన్ పాస్పోర్ట్ ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు దివ్యాంగుల గుర్తింపు కార్డు తదితరాలు.ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# తాగుతా.. నా ఇష్టం వచ్చినట్టు తోల్తా అంటే ఇకపై కామారెడ్డి జిల్లాలో నడవదు

- మత్తులో స్టీరింగ్ పడితే జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే!
- కామారెడ్డిలో 'డ్రంక్ అండ్ డ్రైవ్' రాయుళ్లకు చుక్కలు చూపిస్తున్న పోలీసులు!-"నా ఇష్టం.. నా బండి" అనే అతివిశ్వాసానికి కామారెడ్డి పోలీసుల బ్రేకులు.
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు పదేపదే నేరాలకు పాల్పడిన వ్యక్తికి నెల జైలు శిక్ష మరియు 10, 000 జరిమానా
- జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

"నా ఇష్టం.. నా బండి" అనే అతి విశ్వాసంతో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న రాయుళ్లకు కామారెడ్డి జిల్లా పోలీసులు బ్రేకులు వేస్తున్నారు. వరుసగా మద్యం తాగుతూ, నిబంధనలు అతిక్రమిస్తూ రోడ్లపై ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారిన ఒక వ్యక్తికి కోర్టు కళ్లు చెదిరేలా నెల రోజుల జైలు శిక్ష మరియు 10,000 జరిమానా కానీ విధించింది.

కేసు వివరాలు: ఈ నెల 8న బీర్కూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భర్మావత్ సంతోష్ మద్యం మత్తులో బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీథ్ అనలైజర్ పరీక్షలో మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. అయితే, అతని గత చరిత్రను పరిశీలించిన పోలీసులకు షాకింగ్ విషయం తెలిసింది. సంతోష్ పై ఇప్పటికే నాలుగు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదై ఉన్నట్లు తేలింది. మునుపటి కేసులతో బుద్ధి మార్చుకోక పోవడంతో, ఈ ఐదోసారి చేసిన నేరంపై పోలీసులు కఠిన చర్యల నివేదికను బాన్సువాడ కోర్టుకు సమర్పించారు. 09-02-2026 న నిందితుడిని మేజిస్ట్రేట్ గారి ఎదుట హాజరుపరచగా, పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాణా లకు ముప్పుగా మారుతున్నాడని తీవ్రంగా పరిగణించిన కోర్టు.. నిందితుడు సంతోష్‌కు ఒక నెల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.కేవలం ఇతనే కాకుండా, ఇదే రోజు జిల్లావ్యాప్తంగా మొత్తం 56 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు రూ.70,000 జరిమానాలు విధించింది. అలాగే మరో 12 మందికి ఒక రోజు జైలు శిక్ష కూడా ఖరారు చేసింది.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేవలం జరిమానాతో సరిపోదని, జైలు శిక్ష కూడా తప్పదని ఎస్పీ హెచ్చరిం చారు. మీ ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయని, సురక్షితంగా ప్రయాణించి పోలీసులకు సహకరించాలని కోరారు.



# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళుతున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు. ----

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం

11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్‌వో), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీవో), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

# నరాల శేఖర్ కు కు మద్దతుగా చల్మెడ ప్రచారం

- 21వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నరాల శేఖర్ గెలుపు కోసం ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 21వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నరాల శేఖర్ గెలుపునకు చల్మెడ లక్ష్మీ నరసింహారావు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జీ ఇంటింటికి ప్రచారం కేసీఆర్ పాలనలో మున్సిపల్ హయాంలో 21వ వార్డులో నరాల శేఖర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింధని జరిగిన అభివృద్ధిని చూసి మరో మారు ఆశీర్వదించి కార్ గుర్తుపై ఓటు వేసి నరాల శేఖర్ ను గెలిపించాలని చల్మెడ అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని,మున్సిపల్ పై మరో మారు బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని చల్మెడ అన్నారు టిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి 21 వార్డు ఇంచార్జ్ గడ్డం భూమారెడ్డి సీనియర్ నాయకులు పో నరేందర్ బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.



# జంగిటి శ్రీనిధి సందుల మహేశ్వరి కు మద్దతుగా చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటింటి ప్రచారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ పరిధిలోని 19 మరియు 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జంగిటి శ్రీనిధి మరియు సందుల మహేశ్వరి కు మద్దతుగా నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 మరియు 20వ వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేశారని ప్రజలందరూ కేసీఆర్ అభివృద్ధి పనులను గుర్తించుకొని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

ప్రతి ఒక్కరూ ఓటేసాలా చూసుకోవాలి

పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి9 నీలగిరి వార్త**

మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసాల చూడాలన్నారు.

# ఘనంగా వీరన్న బాబు సంబరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామం లో కొలువై ఉన్న వీరన్న బాబు సంబరం సోమవారం ఘనంగా చేపట్టారు. వీరన్న గద్దె వద్ద పూజలు చేసిన అనంతరం వీరన్న బాబు ప్రతిమలు (విభూతి పళ్ళను) వెంట బెట్టుకుని అధిక సంఖ్యలో భక్తులు గోదావరి నది స్నానమాచరించి పూజలు, సంబరం నిర్వహించారు. డోలు సన్నాయి, డప్పు వాయిద్యాల తో భక్తులు వెంట ఊరే గింపు గా వెళ్లారు.అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.సాయంత్రం గద్దె వద్ద వీరన్న బాబు సేవ చేపట్టారు.



## రాజకీయాలకు దేవుడి ని వాడుకోవడం దుర్మార్గపు ఆలోచన - ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 9 నీలగిరి వార్త**



మంత్రాలయం:రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచన అని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నేయిలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, గొడ్డు మాంసం కలిసిందని తప్పుడు ఆరోపణలు చేసి కోట్లాది మంది భక్తుల మనో భావాలు దెబ్బ తీసిన దుర్మార్గపు ఆలోచనలను మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో నే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్ఆర్డిఐ, ఎన్డిడిబి ఈ ల్యాబ్ లు ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పడంతో స్వామి వారి భక్తులు కూటమి నాయకుల పై చిందరించుకుంటున్నారన్నారు. ప్రజల దృష్టి లో పూర్తి గా కిందకు పడిపోయిన చంద్రబాబు నాయుడు ఏదో రకంగా తన అబద్ధాల ను నిజాలని చెప్పడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాడని ఇందులో భాగంగా ఇంకా ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టు ఆదేశాల తో జరిగినా దర్యాప్తు సంస్థల మీద దాడి చేయడం, ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ నాయకుల మీద దాడులు చేసి ఇళ్లను తగలబెట్టడం దారుణమన్నారు. చంద్రబాబు ఖచ్చితంగా ప్రజలకు, శ్రీ వారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి డిమాండ్ చేశారు.

# మంత్రాలయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మంత్రాలయం, ఫిబ్రవరి 9 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన వంద రూముల సముదాయం ముందు భాగంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం రావడంతో ఎస్సై మల్లికార్జున తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకోనీ విచారించగా మృతదేహానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చరికి తరలించడం జరిగిందని, ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.



# డైవర్షన్ కెనాలకు ముమ్మర ఏర్పాట్లు రామరాజు

**నర్సాపురం ఫిబ్రవరి 9 నీలగిరి వార్త ప్రతినిధి**

నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలం పాత నవరసపురం గ్రామంలో ఉన్న కాజా డ్రైన్ పై ఇటీవల కాలంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. ఆ డ్రైన్ గుండా ప్రవహించే నీరు ఉండిపోవటం వలన చుట్టుపక్కల ఆరు గ్రామాలలో వ్యవసాయ పంటలు పొలాలు,చెరువులు మునిగిపోవడం వలన అక్కడ ఉన్న రైతులు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రామరాజుని కలిసి సమస్యను వివరించగా, ఆయన హుటాహుటిగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సమస్యను విపులంగా తెలుసుకొని ఆ నీరుని మళ్ళించే విధంగా చుట్టూ ఉన్న రైతులతో, భూమి యజమానులతో మాట్లాడి తాత్కాలిక డైవర్షన్ కాలమును తవ్వించుటకు తగు ఏర్పాట్లు చేసినారు, ప్రజలకు, రైతులకు వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తక్షణ పనులు చేపట్టే విధంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా కాజా డ్రైన్ కు అనుగుణంగా ఉన్న ఇతర కాలవలను తవ్వించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అడిగిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కొవ్వూరులో డ్రగ్స్ పట్టివేత నలుగురు అరెస్ట్

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : డ్రగ్స్ విక్రయిస్తున్న నలుగురిని కొవ్వూరు పోలీసులు సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి18.15 గ్రాముల మెత్ డ్రగ్స్, ఒక కారు మూడు సెల్ ఫోన్లు ఒక ఐప్యాడ్ రు. 600 నగదు 6విదేశీ కరెన్సీనోట్లు స్వాధీనం చేసుకున్నరు.కొవ్వూరు నుండి దొమ్మేరు వెళ్ళు గామన్ బ్రిడ్జ్ అండర్ పాస్ వద్ద యా08ఖీ5598 నెంబరు గల కారులో బెంగళూరు నుండి రాజమండ్రి కి డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసిన కొవ్వూరు పట్టణ పోలీసులు కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణ సీఐ, ఎస్సై కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు కొవ్వూరు గామన్ బ్రిడ్జి వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేశారని కాటూరి సూర్యకిషన్ కోలమూరు ముమ్మిడి విజయ లక్ష్మి విశాఖపట్నం నొక్కు మహిదీప్ కోరుకొండ ఇసుకపట్ల వివేక్ వర్ధన్ రాజోలు ధవలేశ్వరం మండలం అను వారు బెంగళూరులో డ్రగ్స్ పదార్థాన్ని కొనుగోలు చేసి కారులో రాజమండ్రి వస్తుండగా అరెస్టు చేశామని వారి వద్ద నుండి 18 .15 గ్రాముల మెత్ డ్రగ్స్ ఒక కారు మూడు సెల్ ఫోన్లు రు.600 ఒక ఐపాడ్ స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా రాజమండ్రి,తణుకు చుట్టుపక్కల గ్రామాల కాలేజీ విద్యార్థులే ప్రధాన లక్ష్యంగా డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. వీరందరూ డ్రగ్స్ కు బానిసలై డబ్బులు కోసం బెంగళూరు నుంచి మెత్ డ్రగ్స్ తీసుకొచ్చి రాజమండ్రి తణుకు



చుట్టుపక్కల ఉన్న కాలేజీ విద్యార్థులకు అమ్ముతున్నట్లు తెలిసింది. ఎక్కడైనా డ్రగ్స్ అమ్ముతున్న దాన్ని సేవిస్తున్న వారు వివరాలు తెలిస్తే పోలీసువారికి తెలియ జేయాలని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ దేవకుమార్ అన్నారు. ఈ కేసు దర్యాప్తు చేసి ముద్దాయిల ను కోర్టులో హాజరు పరిచారు. వీరులో విశాఖపట్నంని కి చెందిన అమ్మాయి కూడా ఉండటం విశేషం. చాకచక్యంగా పట్టుకున్న పట్టణ సిఐ విశ్వం ఎస్సై అలెగ్జాండర్ వారి సిబ్బందిని ఎస్పీ డి నరసింహ కిషోర్ డిఎస్పి జి దేవకుమార్ అభినందించారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సమస్యలనుపరిష్కరించాలనిజిల్లాఅంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ మాణి క్యాంబ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు.కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోసోమవారంశాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ని కలిసి వారికి రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుకుంటూ వినతిపత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు. మాణిక్యాంబ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి. మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ... అంగన్వాడీ వర్కర్లు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర కోరుతూ మరియు రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేశారు. ఇంకా కొంతమంది అర్హత ఉన్న మినీ వర్కర్లు 10 వ తరగతి పాస్ అయిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదు. మరియు మరో 1810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదు. గ్రాట్యూటీ జీఓ నెం.8 ను సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గైడ్లెన్స్ రూపొందించలేదు. దీనివలన సర్వీసులో ఉండి చనిపోయిన వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదు. రూరల్లో ఉన్న వర్కర్లకు సంక్షేమపథకాలు అమలుకావడంలేదు. హెల్పర్ల ప్రమోషన్లో



రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్స్ రావడంలేదు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ను ఆపివేశారు. క ఈ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తమ సమస్యలపై సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ . మాణిక్యమాల, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పి విజయకుమారి , బి గౌతమి సిహెచ్ దుర్గా భవానీ శాంత కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పధకం అధికారుల స్వాధీనం

## - ఏ.పి.ఎస్.ఐ.డి.సి ఈ.ఈ

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఎత్తి పోతల పథకం నిర్వహణ కమిటీ రద్దయిందని, నిర్వాహక అధ్యక్షులు కైగాల రాంబాబు బదులు ఇకపై తమ శాఖ సిబ్బందే నిర్వహన సాగిస్తారని ఏ.పి.ఎస్ ఐ.డి.సి ఈ.ఈ. దుర్గ గురవయ్య పేర్కొన్నారు. ఈ మేరకు 41 జి.ఓ ప్రకారం ఈ నెల 3 న ప్రత్యేకధికారిగా చార్జీ చేపట్టామని, రికార్డులు కొరకు నిర్వాహక కమిటీ అధ్యక్షులు కైగాల రాంబాబుకు నోటీస్ జారీ చేసినా ఆయన హాజరు కానందున తాళ్లపూడి తహసిల్దార్, తాళ్లపూడి ఎస్సై లు సమక్షం లో కార్యాలయ తాళాల ను తొలగించి రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు ఈ.ఈ.గురవయ్య తెలిపారు. మళ్ళీ కమిటీ ఏర్పడే వరకు తమ అధీనం లోనే నిర్వహణ సాగిస్తామని ఈ.ఈ. తెలిపారు. తహసీల్ధార్ లక్ష్మి లావణ్య, ఎస్సై టి రామకృష్ణ, ఏ.పి.ఎస్. ఐ.డి.సి సి ఏ.ఈ సురేంద్ర, బల్లిపాడు టీడీపీ నాయకులు కాకర్ల శ్రీను, ఉప్పులూరి రమేష, మద్దుకురి శంకరం పలువురు రైతులు పాల్గొన్నారు. వస్థానాన్న బలవంతంగా తాళాలు తీసేశారు. అధ్యక్షులు కైగాల వేగేశ్వరపురం ఎత్తి పోతల పధకం అధ్యక్షునిగా గత రెండు దశాబ్దాల పైగా విశేషంగా సేవలందించిన వ్యక్తిగా తనకు కనీస గౌరవం ఇవ్వకుండా అధ్యక్ష పదవి కోసం టీడీపీ వర్గీయులు ప్రతిపక్షం కంటే హీనంగా వ్యవహరించటం పట్ల అధ్యక్షునిగా కొన సాగిన కైగాల రాంబాబు పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఆదేశాల మేరకు కోర్ట్ లో 41 జి.ఓ కు వ్యతిరేకంగా కోర్టులో వేసిన స్టే ను ఎత్తి వేసానని, అలాగే రికార్డులను తను సోమవారం అప్పగించేందుకు వస్తానని చెప్పినా తాళాలు పగులు కొట్టి రికార్డులు స్వాధీనం చేసుకోవటం చూస్తే, తాను అధికార పార్టీ



మనిషినా, లేక ప్రతిపక్షం లో ఉన్నానా తెలియటం లేదని కైగాల రాంబాబు పేర్కొన్నారు. రాజమండ్రి జాగృతి ఆస్పత్రికి వైద్య సేవలకు వెళ్లి వచ్చేంత వరకు కూడా అధికారులు తన పదవి కోసం చేసే నాయకులు అగలేదని అన్నారు. వేగేశ్వర పురం ఎత్తి పోతల పథకం చుట్టూ రాజకీయం నడుస్తోందని వెల్లడవుతోంది. ఇది ఎక్కడికి దారి తీస్తుందో, గతం లో నీరు రావటం లేదని చెబుతున్నా పట్టించుకోని అధికారులు ఇప్పుడు రైతులకు స్కీమ్ సేవలు, సాగు నీరు అందుతాయో లేదో నని అప్పుడే రైతులు తర్జన భర్జన పడుతున్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి కృషి చేద్దాం తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పెద్దేవం గ్రామ కమిటీ సమావేశం కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామకృష్ణ ఇంటి దగ్గర గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గ ఇన్చార్జ్ తలారి వెంకటరావు ఆధ్వర్యంలో సచివాలయం కి ఒక గ్రామ కమిటీ అధ్యక్షుడు నీ అలాగే రైతు,యువజన,మహిళా,సోషల్ మీడియా ఎస్సీ ,బీసీ అనుబంధ విభాగ కమిటీలు వేసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ విజయానికి కృషి చెయ్యాలి అలాగే త్వరతగతిన గ్రామ కమిటీ నియామకాలు పూర్తిచేసే సెంట్రల్ ఆఫీస్ కి పంపించాలని . స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ కి అందరూ సిద్ధంగా ఉండాలని మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని గర్వంగా చెప్పుకోవచ్చు అని ఎన్నడూ లేనివిధంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చి ఇంటి వద్దకే ప్రతి సేవను అందించడం ఘనత మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ,,మరల మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని తోట కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగిరిపల్లి వెంకటరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు,వార్డు మెంబర్ మైలవరపు రామకృష్ణ, కంకిపాటి రవి, వైఎస్ఆర్సిపి బూత్ కన్వీనర్లు నల్లాకుల వేణుగోపాలకృష్ణ,కోడి గంగా



రావు,వేము రామారావు, యండపల్లి కృష్ణార్జునులు,మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ, ఇంటి నాగేశ్వరరావు, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, మాజీ దేవస్థానం చైర్మన్ ఎండపెల్లి వీర వెంకట సత్యనారాయణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకటస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులు బెజవాడ వీర్రాజు,ఇంటి వెంకటేశ్వరావు, నామన వెంకటేశ్వరావు,ముప్పనపల్లి గంగన్న, పసలపూడి రాజశేఖర్, తిగిరిపల్లి సుబ్బారావు, గజ్జల వీరన్న ,పూలపల్లి ప్రకాష్, గణశాల మణి,బెజవాడ మణి , పెదవేగి గణేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..